بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 15

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**09 ఏప్రిల్ 2020, 15 షహబాన్ 1441, హి.ఖ, 09 షహాదత్ 1399, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ فِيْ خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ لَاٰيٰتٍ لِّاُولِي الْاَلْبَابِ

"భూమ్యాకాశముల సృష్టియందును, దినరాత్రుల అనుక్రమము యందును బుద్ధిమంతుల కొరకు నిశ్చయముగా అనేక సంకేతములున్నవి."

(ఆలే ఇమ్రాన్: 191).

**అల్లాహ్ తాలా చాలా దయామయుడు. గొప్ప కోశాధికారి. అర్ధ అణకూడ అతని వద్ద జమా చేసుకోవచ్చును. రూపాయి, అష్రఫీలను కూడ జమా చేసుకోవచ్చును. దొంగలు పడుతారనే భయము ఉండదు. దివాలా తీస్తుందనే బాధ ఉండదు.**

**ఒక కన్న తండ్రి తన సంతానాన్ని భూలోకమునకు తీసుకవచ్చి, ఈ ప్రాపంచిక జీవితానికి కారకుడు అవుతాడు. కాని ఒక ఆధ్యాత్మిక తండ్రి ఆకాశాన్ని అందుకునేలా చేస్తాడు. జన్మ ఉద్ధేశము వైపు మన ఆలోచనలను మళ్ళించుతాడు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### దేవున్ని పొందుటకు ప్రయత్నించు వారు ఎన్నడు వృధా కారు:

సంవత్సరాల కొద్ది చేసిన కృషి, కష్టము నీరు కారిపోవడంతో ప్రతి సంవత్సరము వేలాది మంది విద్యార్థులు రోదించడం, ఆత్మ హత్యలు చేసుకోవడంను మనం చూస్తూనే ఉంటాము. కాని అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహము సర్వసాధారణముగా కొద్ది పాటి కృషిని కూడ వృధా చేయదు. కావున ఎంతటి విచారకర స్థాయి!. మానవుడు ప్రపంచములో అపోహలు మరియు భ్రమలలో పడి తనపై విశ్రాంతి నిషేదించబడినట్లుగా రాత్రింభవళ్ళు కష్టపడుతుంటాడు. బహుశా విజయం లభిస్తుందనే నమ్మకంతో వేలాది బాధలను, దు:ఖాలను అనుభవిస్తుంటాడు. వ్యాపారస్తులు లాభాపేక్షతో లక్షల రూపాయలు వ్యాపారంలో పెట్టుబడిగా పెడుతుంటారు. కాని ఖచ్చితముగా లాభము వస్తుందనే నమ్మకము కూడ వారికి ఉండదు. కాని దేవుని వైపు వెళ్ళ విషయంలో (అతని వాగ్దానాలు సత్యమైనవి, నెరవేర్చబడునవి. అతని వైపు అడుగులు వేయువారి చిన్న పాటి ప్రయత్నంకూడ వృధా కాదు) వారిలో అలాంటి ఉత్సాహం, ఉరుకులు, పరుగులు కనిపించవు. ఈ ప్రజలు ఎందుకు అర్థం చేసుకోవడం లేదు?. చివరికి ఒక రోజు మరణించవలసి ఉన్నదనే విషయానికి వారెందుకు భయపడడం లేదు. వారు ప్రాపంచిక నష్టాలను చూసి న తరువాత లాభాధాయకమైన ఈ వ్యాపారంను గూర్చి ఏ మాత్రం ఆలోచించరా?. ఈ వ్యాపారంలో వినడానికి కూడ నష్టము ఉండదు. పైగా ఖచ్చితముగా లాభము చేకూరుతుంది. ఒక రైతు ఎంతగానో శ్రమిస్తూ వ్యవసాయం చేస్తుంటాడు. కాని ఫలితము సంతృష్టిగానే ఉంటుందని ఎవరు చెప్పగలరు?.

అల్లాహ్ తాలా చాలా దయామయుడు. గొప్ప కోశాధికారి. అర్ధ అణకూడ అతని వద్ద జమా చేసుకోవచ్చును. రూపాయి, అష్రఫీలను కూడ జమా చేసుకోవచ్చును. దొంగలు పడుతారనే భయము ఉండదు. దివాలా తీస్తుందనే బాధ ఉండదు. హదీస్‌లో ఈ విధముగా గలదు. ఒకవేళ ఎవరైన దారిలో పడి ఉన్న ఒక ముళ్ళును తీసి పారేసినను అతనికి కూడ పుణ్యము లభిస్తుంది. ఒకవేళ నీళ్ళు చేదుతున్నప్పుడు ఒక బొక్కెన నీళ్ళను తన సోదరుడి కుండలో పోసినను అల్లాహ్ తాలా అతని ఈ సత్కార్యమును వృధా చేయడు. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా మానవుడు ఎన్నడు అపజయము పొందని మార్గము ఏదైన ఉన్నచో అది దైవ మార్గము ఒక్కటే. ప్రాపంచిక ప్రధాన రహదారులన్నింటిపై అడుగడున తడబాట్లు, అపజయాల గుట్టలు గలవు. గొప్ప గొప్ప రాజ్యాధికారములను వీడిన ఆ మహాత్ములు మూర్ఖులు కాదు కదా?. ఇబ్రాహీం అద్‌హమ్, షా షుజాఅ, షా అబ్దుల్ అజీజ్ వంటి మహాత్ములు ముజద్దిద్‌లుగా గుర్తించబడ్డారు. వారు అధికారాన్ని, రాజ్యరికాన్ని, ప్రతిష్టతలను వీడినారు. అందుకు కారణం ఈ ప్రాపంచిక మార్గములో తడబాట్లు గలవని వారు గ్రహించారు కదా!. దేవుడు ఒక ముత్యము. అతని వాస్తవికతను తెలుసుకున్న తరువాత మానవుడు ప్రాపంచిక వస్తువులను నీచముగా, అయిష్టముగా చూస్తాడు. వాటిని చూడడానికి కూడ అతని స్వభావంలో ఒక అయిష్టత, అనాసక్తి కల్గుతుంది. అందుకే దేవుని వాస్తవికతను తెలుసుకొనుటకు ప్రయత్నించుము. అతనివైపే అడుగులు వేయుము. అందులోనే విజయము గలదు.

ఏ వ్యక్తి అయితే తన పొరుగు వారితో గతంలో అతడు ఎలా వ్యవహరించే వాడు. ఇప్పుడు ఎంత గొప్పగా వ్యవహరిస్తున్నాడు అనే మార్పును చూపినచో అతడు ఒక అద్భుతాన్ని చూపిన వాడగును. ఆ మార్పు అతని పొరుగు వారిని చాలా ప్రభావితం చేస్తుంది. మన జమాఅత్ సభ్యులు ఏ అంశంలో అభివృద్ధి సాధించారో తమకు తెలియడం లేదని కొందరు ఆరోపణలు చేస్తుంటారు. పైగా కోపతాపాలకు గురి అవుతారని, నిందిస్తుంటారని వీరిపై అభండాలు వేస్తుతుంటారు. ఇది సిగ్గుచేటు కాదా?. మానవుడు ఈ జమాఅత్‌ను ఉత్తమమైనదని భావించి స్వీకరించినప్పుడు, ఒక గుణవంతుడి వలే తన తండ్రికి పేరు ప్రతిష్టతలను తెచ్చినట్లు నడుచుకోవలెను. ఎందుకనగా బైఅత్ చేయువారు వారసుల పరిదిలోకే వస్తారు. అందుకోసమే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణులను విశ్వాసుల తల్లులుగా పిలుచుకోవడం జరుగుతుంది. ఈ విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసులందరికి తండ్రి లాంటి వారు. ఒక కన్న తండ్రి తన సంతానాన్ని భూలోకమునకు తీసుకవచ్చి, ఈ ప్రాపంచిక జీవితానికి కారకుడు అవుతాడు. కాని ఒక ఆధ్యాత్మిక తండ్రి ఆకాశాన్ని అందుకునేలా చేస్తాడు. జన్మ ఉద్ధేశము వైపు మన ఆలోచనలను మళ్ళించుతాడు. అలాంటప్పుడు ఏ కొడుకైన తన తండ్రికి తలవంపులు తెచ్చినచో అట్టి కొడును మీరు ఇష్టపడుదురా?. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 124-125, ప్రచురణ ఖాదియాన్ 2018).

### హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా మీ ఉత్తరాలను చదవి, మీ కొరకు దుఆలు చేస్తున్నారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిధిలో దుఆల కొరకు ఉత్తరాలు వ్రాయి జమాఅత్ స్త్రీ, పురుషులందరికి తెలియజేయునదేమనగా: అందరి ఉత్తరాలు క్రమం తప్పకుండా హుజూర్ అన్వర్ గారి సన్నిధికి చేరుతున్నాయి. కాని కరోనా వైరస్ వేగంగా వ్యాపిస్తున్నందున ఉత్తరాలకు సమాధానాలు వ్రాయి సభ్యుల సంఖ్యను తగ్గించడం జరిగింది. కావున ఉత్తరాలు వ్రాసిన ప్రతి ఒక్కరి పేరున సమాధానాలు ఇవ్వడం ప్రస్తుతం సాధ్యం కాదు. కాని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా మీ ఉత్తరాలను చదవి, మీ కొరకు దుఆలు చేస్తున్నారు. అల్లాహ్ తాలా దయను, కరుణను కురిపించుగాకా! ఈ వైరస్ నుండి మరియు ఇతర అన్ని రకాల వ్యాధుల నుండి ప్రతి ఒక్కరిని కాపాడుగాకా!. అందరిని తన కన్నుసన్నులతో క్షేమముగా చూడునుగాకా!, అతని ప్రేమ అందరికి లభించును గాకా!. (మునీర్ అహ్మద్ జావేద్, ప్రైవేట్ సెక్రటరి).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**మహిళల కార్యకలాపాలన్నియు వర్తమాన ఖలీఫా ఏర్పాటు చేసిన ప్రణాళికలకు అనుగుణముగా, వాటి అభివృద్ధికి దోహద పడునట్లుగా ఉండవలెను. ధార్మిక బోధనల అనుసారం వారు జమాఅత్ ఐక్యత కొరకు అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉండవలెను. గుణగణాల మరియు ఆధ్యాత్మిక సంస్కరణల వైపు, అట్టి మార్గాల కొరకు అన్వేషనల దోరణిని కల్గియుండాలి.**

**వారు కష్టాలను ఓర్చుకొనుటకు సిద్ధముగా ఉండాలి. వారికి ధార్మిక సమస్యల పట్ల అవగాహన ఉండాలి. వారిలో దేవుడు, దేవుని ప్రవక్త (స), మసీహ్ మౌవూద్ (అ) మరియు ఖలీఫాల పట్ల ప్రేమాభిమానాలను, విధేయతను పుట్టించాలి. వారికి జీవితం అంకితం చేయాలనే ఉత్సాహ పూరిత భావనలు కలగాలి.**

**సభ్యురాలందరు పరస్పర సహాయ సహకారాలతో పని చేయాలి. ఇతరుల తప్పిదాలను మన్నించు స్వభావంను కల్గి ఉండాలి.**

**హాలెండ్‌కు చెందిన లజ్నా ఇమా అల్లాహ్ ఉపశాఖ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భములో జూబ్లి వేడుకల నిర్వాహణలో భాగంగా “ ఖదీజా ” సంచిక యొక్క ప్రత్యేక ప్రచురణ నుద్దేశించి సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రత్యేక సందేశము.**

**(27 సెప్టెంబర్ 2019 నాటి అల్ ఫజల్ ఇంటర్నేషనల్ వార పత్రిక సహకారంతో)**

بسم اللہ الرحمٰن الرحیم

نحمدہ ونصلی علی رسولہ الکریم وعلی عبدہ المسیح الموعود

خدا کے فضل اور رحم کے ساتھ

ھو النّاصر

ప్రియమైన హాలెండ్ లజ్నా ఇమా అల్లాహ్ సభ్యురాల్లందరికి

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు.

హాలెండ్‌కు చెందిన లజ్నా ఇమాఅల్లాహ్ తమ ఉపశాఖను స్థాపించి 50 సంవత్సరములు పూర్తి చేసుకున్నందున జూబ్లీ వేడుకలు జరుపుకొంటు న్నారని, ఈ సందర్భమును పురస్కరించుకొని ఒక ప్రత్యేక ఖదీజా సంచికను ప్రచురించాలని భావిస్తున్నారని తెలుసుకొని ఆనందిస్తున్నాను. అల్లాహ్ తాలా ఈ సంచికకు అన్ని విధాలుగా శుభములు కల్గించుగాకా!.

గౌరవనీయులైన లజ్నా అధ్యక్షుల వారు ఈ శుభసమయంలో సందేశమును ఇవ్వగలరని నన్ను కోరినారు. కావున ఈ సందర్భమున మీకు నేనిచ్చు సందేశమేమనగా, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఈ ఉపశాఖను ఏర్పాటు చేసిన ఉద్దేశమును మీరు మీ ఆచరణలో, మీ గుణగణాలలో, మీ ఆధ్యాత్మిక అభివృద్ధి సాధనలో కనబడునట్లు నడుచుకోవాలి. ఖిలాఫత్‌తో మీకు ఒక పటిష్ఠ అనుబంధము ఏర్పడుటలో ఈ ఉద్దేశము దోహద పడాలి.

లజ్నా ఇమాఅల్లాహ్ శాఖను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్హు 25 డిసెంబర్ 1922న ప్రారంభించారు. ఆ సందర్భమున వారు ఒక వ్యాసాన్ని వ్రాసారు. వారు ఆ వ్యాసములో పేర్కొన్న అంశాలను ఏకీభవిస్తూ, వాటిని బలపర్చుటకు సిద్ధముగా ఉన్నటు వంటి ఖాదియాన్‌కు చెందిన మహిళలను ముందుకు రావాలని ఆహ్వానించారు. తద్వారా ఆ లక్ష్యయాలను కలవిడిగా త్వరితగతిలో ప్రారంభించవచ్చునని ప్రకటించారు.

హుజూర్ దృష్టిలో ఉన్న అంశాలేమనగా, మహిళలు తమ విజ్ఞానంతో పాటు ఇతర మహిళల విజ్ఞానాన్ని పెంపొందించుటకు ప్రయత్నించవలెను. వారికంటూ ఒక ప్రత్యేక అంజుమన్ ఉండాలి. ఆ అంజుమన్‌కు కూడ కొన్ని నియమ నిబంధనలు ఉండాలి. వారు తమ సమస్యలను ఇస్లామీయ విధానంలో పరిష్కరించుకొని, వాటిని వ్యాసాలుగా వ్రాసి, అట్టి వ్యాసాలను తమ జల్సాలలో చదివి వినిపించుకోవాలి.

ఇస్లాం పట్ల అవగాహన గల వారితో లెక్చర్‌ను ఇప్పించాలి. మహిళల అంజుమన్ కార్యకలాపాలన్నియు వర్తమాన ఖలీఫా ఏర్పాటు చేసిన ప్రణాళికలకు అనుగుణముగా, వాటి అభివృద్ధికి దోహదపడునట్లుగా ఉండవలెను. ధార్మిక బోధనల అనుసారం వారు జమాఅత్ ఐక్యత కొరకు అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉండవలెను. గుణగణాల మరియు ఆధ్యాత్మిక సంస్కరణల వైపు, అట్టి మార్గాల కొరకు అన్వేషనల దోరణిని కల్గియుండాలి. పిల్లలకు శిక్షణనిచ్చు విషయంలో వారు తమ బాధ్యతలను తప్పకుండా అర్థం చేసుకోవలెను. వారి ఆధ్యాత్మిక జీవితం ఉత్సాహ భరితంగా ఉండాలి. వారు కష్టాలను ఓర్చుకొనుటకు సిద్ధముగా ఉండాలి. వారికి ధార్మిక సమస్యల పట్ల అవగాహన ఉండాలి. వారిలో దేవుడు, దేవుని ప్రవక్త (స), మసీహ్ మౌవూద్ (అ) మరియు ఖలీఫాల పట్ల ప్రేమాభిమానాలను, విధేయతను పుట్టించాలి. వారికి జీవితం అంకితం చేయాలనే ఉత్సాహ పూరిత భావనలు కలగాలి. ఉపశాఖలో సభ్యురాలందరు పరస్పర సహాయ సహకారాలతో పని చేయాలి. ఇతరుల తప్పిదాలను మన్నించు స్వభావంను కల్గి ఉండాలి. సహనము, ధైర్యము వంటి లక్షణాలను అలవర్చుకోవాలి. ప్రజల హేళనను, దూషణలను ధైర్య వంతముగా, సాహసోపేతముగా ఎదుర్కొను తత్వంను అలవర్చుకోవాలి. తద్వారా ఇతర మహిళలకు ఆదర్శముగా నిలువచ్చును. ఈ లక్ష్య సాధనకై ఇతర మహిళలను తమ సమాలోచకురాల్లుగా మార్చుకోవలెను. ఏదేని ఒక్క ప్రత్యేక వర్గమే జమాఅత్ అనబడదు. చిన్నలు , పెద్దలు, ధనవంతులు, పేదవారు అందరు కలిసి ఉంటేనే జమాఅత్ అంటారు. పరస్పరం ప్రేమాభిమానాలను, సమానత్వమును ఏర్పర్చు కొనుటకు ప్రయత్నించాలి. సహాయ సహకారము లన్నియు, విజయము లన్నియు అల్లాహ్ నుండే లభించును. కావున మన జన్మనుద్దేశించి ఏర్పర్చిన లక్ష్యాలు మనపై బహిర్గతం కావాలని దుఆలు చేయాలి. ఈ ప్రమాణ ప్రతంపై ప్రారంభంలో 13 మంది మహిళలు సంతకాలు చేశారు. వారు హుజూర్ రజియల్లాహు అన్హు ఆదేశం మేరకు హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ రజియల్లాహ్ అన్హు గృహములో ఏకమయ్యారు. వారిని ఉద్దేశించి హుజూర్ ప్రసంగించారు. ఆ తరువాత లజ్నా ఇమాఅల్లాహ్ ఉపశాఖ స్థాపించబడింది. హుజూర్ రజియల్లాహు అన్హు కు అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా “ఒకవేళ నీవు 50% మహిళలను సంస్కరించినచో ఇస్లాం త్వరితగతిలో అభివృద్ధి సాధించును” అని శుభవార్త నిచ్చెను. ఈ కారణం చేతనే వారు రజి మహిళల శిక్షణ కోసం ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని చాలా ప్రత్యేక శ్రద్ధను కనబర్చారు.

కావున లజ్నా ఇమాఅల్లాహ్ శాఖ స్థాపనకు కారణమైన ఈ లక్ష్యాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఇందుకోసం వర్తమాన ఖలీఫాల దుఆలు, మార్గదర్శకాలు ఎంతో ముఖ్యం. ఒకవేళ మీరు ఈ ప్రాథమిక సిద్ధాంతాలను గుర్తుంచుకున్నచో ఇన్షా అల్లాహ్ మీ కార్యక్రమాలన్ని, మీ ప్రణాళికలన్ని విజయవంతమగును. మీ ప్రతి అడుగు ప్రగతివైపు దూసుకెళ్ళును. అల్లాహ్ తాలా ఇందుకు మీమ్ములను అనుగ్రహించుగాకా! (ఆమీన్).

వస్సలాం,

మీ అభిమాన ఖలీఫా.

సంతకం (మిర్జా మస్రూర్ అహ్మద్) .

మసీహ్ మౌవూద్ గారి ఐదవ ఉత్తరాధికారి.

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో నేను హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజినుగూర్చి కొంత భాగాన్ని ప్రస్తావించాను. ఆ ప్రస్తావనలో మిగిలియున్న మరికొంత భాగాన్ని నేడు నేను ప్రస్తావించెదను. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను గురించి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు గారు ఈ విధముగా పేర్కొన్నారు. వారిని మదీనాకు ఒక ముబల్లిఘ్‌గా పంపించడం జరిగింది.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వాసులకు "దేవుని అధికారం మరొకసారి భూమండలంపై బహిర్గతం కానున్నది. ప్రపంచం నుండి విగ్రహాలు వేరు చేయబడును. ఏకేశ్వరత్వం ప్రపంచములో స్థిరపర్చబడును. సత్యము ధర్మములు ప్రపంచములో మరొకసారి ప్రజ్వరిల్లును అని తెలిపి మీరు ఈ వైభవోపేతమైన అనుగ్రహాన్ని స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నారా? అని ప్రశ్నించగా.... వారు మీ బోధనలను మేము స్వీకరిస్తున్నాము అని సమాధానమునిచ్చిరి.

మదీనా ప్రజలకు ఇస్లాంను గుర్చి తెలియగా, ఒక హజ్ యాత్ర సమయంలో మదీనా ప్రజలలో కొందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయ్యి, హుజూర్ (స) సత్యతను స్వీకరించారు. తరువాత వారు మదీనాకు తిరిగి వెళ్ళి తమ తెగల వారికి "ఏ ప్రవక్త అవతరణను గురించి యూదులు మనకు తెలుపుతూ వచ్చారో ఆ ప్రవక్త మక్కాలో అవతరించినాడు" అని తెలియజేశారు.

తరువాత సంవత్సరం మరల మదీనా నుండి 12 మంది ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును స్వీకరించాలనే ఉద్దేశముతో హజ్ యాత్రకు బయలు దేరారు. వారిలో పది మంది ఖజ్‌రజ్ తెగకు చెందినవారు కాగా, ఇద్దరు మాత్రం ఔస్ తెగకు చెందినవారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మదీనాలో ఉన్నటువంటి విశ్వాసుల జమాఅత్‌కు పర్యవేక్షకులుగా నియమించారు. ఆపై ఇస్లాంను వ్యాపింపజేయాలని వారికి హితబోధ చేస్తూ, వారికి సహకరించుటకు హుజూర్ (స) నవయువకుడైన ఒక అనుచరుడు ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను మదీనాలో ఉన్నటు వంటి ముసల్మానులకు ఇస్లాం బోధనలు నేర్పించుటకు పంపారు..

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో ముహాజిర్ల పతాకము హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి వద్దనే ఉండేది. బదర్ యుద్ధములో ముహాజిర్ల పతాకమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కు అప్పగించారు.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ఉహద్ యుద్ధములో వీరమరణం పొందారు. ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు వరసలో నిలబడి యుద్ధం చేస్తున్నారు. అలా యుద్ధం చేస్తూనే వీరమరణంను పొందారు. వీరిని ఇబ్నే ఖమియ్యా హతమార్చెను. వీరమరణం పొందిన నాటికి హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వయస్సు 40 సంవత్సరాలు లేదా అంతకు మించి ఉండవచ్చును.

ఇప్పుడు నేను కొన్ని పరోక్ష పార్థివ జనాజ నమాజ్‌లను చదువించెదను. ముందుగా చి॥ తంజీల్ అహ్మద్ బట్ తండ్రి అఖీల్ అహ్మద్ బట్ గారిది. ఇతడు 11 సంవత్సరాల చిన్న బాలుడు. ఫిబ్రవరి 27, 2020న మృతి చెందాడు. రెండవ జనాజ బ్రిగేడియర్ బషీర్ సాహెబ్, మాజి జిల్లా అధ్యక్షులు రావల్ పిండి గారిది. వీరు డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారి కుమారులు. ఫిబ్రవరి 16న రావల్ పిండిలో 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. మూడవ జనాజ నమాజ్ డాక్టర్ హమీదొద్దీన్ గారిది. వీరు 121జీ. బే, గక్వాల్ ఫైస్లాబాద్‌కు చెందిన వారు. వీరు 29 ఫిబ్రవరి 2020న మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్
క్రీ.శ. 06 **మార్చి** 2020 ( 06 అమాన్ 1399 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో నేను హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజినుగూర్చి కొంత భాగాన్ని ప్రస్తావించాను. ఆ ప్రస్తావనలో మిగిలియున్న మరికొంత భాగాన్ని నేడు నేను ప్రస్తావించెదను. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను గురించి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు గారు ఈ విధముగా పేర్కొన్నారు. వారిని మదీనాకు ఒక ముబల్లిఘ్‌గా పంపించడం జరిగింది. కావున వారి సేవలను గూర్చి హుజూర్ (రజి) ఇలా తెల్పినారు: మీరు ప్రస్థానం చేయవలసిన సమయం ఆసన్నమవు తుందని అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పదే పదే సందేశానివ్వసాగెను. పైగా హుజూర్ (స) బావులు, ఖర్జూరపు తోటలు ఉన్నటువంటి నగరం వైపు ప్రస్థానం చేయుదురనే విషయాన్ని కూడ వారి(స)పై స్పష్టం చేసెను. కావున ముందుగా హుజూర్ (స) బహుశా యమామ నగరము వైపే ప్రస్థానం చేయవలసి ఉండునని భావించసాగిరి. కాని త్వరలోనే ఆ ఆలోచనలు మనస్సు నుండి చెరిపి వేయబడ్డాయి. కావున దైవ నిర్ణయం ప్రకారం ఏ నగరము వైపు ప్రస్థానం చేయవలసి యుండునో ఆ నగరవాసులే ఇస్లాం కొరకు తమను తాము సమర్పించుకొను విషయం గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురు చూడసాగిరి. ఈ క్రమంలోనే హజ్ యాత్ర ప్రారంభమైనది. అరబ్ దేశపు నలుమూలల నుండి ప్రజలు హజ్ చేయుటకు మక్కాలో ఏకమవ్వడం ప్రారంభించారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అలవాటు ప్రకారం గుంపులు గుంపులుగా ఉన్నటు వంటి ప్రజల వద్దకు వెళ్ళి వారికి ఏకేశ్వరవాదంను గూర్చి తెలిపేవారు, దేవుని అధికారాలను గూర్చిన శుభవార్తలను అందించేవారు. దౌర్జన్యము, దుష్టత్వము, దుర్మార్గము, అల్లరుల నుండి దూరముండాలని ఉపదేశించే వారు. కొందరు హుజూర్ (స) సందేశాన్ని విని, ఆశ్చర్యమును వ్యక్తపరుస్తూ అక్కడి నుండి వెళ్ళిపోయేవారు. మరి కొందరు వింటుండగా మక్కా వారు అక్కడికి చేరుకొని వారిని చెల్లచెదురు చేసేవారు. మరి కొందరు ముందుగానే మక్కా వారి ద్వారా హుజూర్ (స)ను గూర్చి విన్నందున వారు హుజూర్ (స) మాటలను విని ఎగతాళి చేస్తూ అక్కడి నుండి వెళ్ళి పోయేవారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) మనా అనే లోయలో సందేశం అందించుటకు అటుఇటు తిరుగుచుండగా మదీనాకు చెందిన ఆరుగురు లేదా ఎడుగురు సభ్యులతో కూడిన బృందం హుజూర్ (స)కు కనిపించింది. హుజూర్ (స) వారితో మీరు ఏ తెగకు చెందినవారు అని ప్రశ్నించిరి. అందుకు వారు ఖజ్‌రజ్ తెగకు చెందినవారమని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) యూదులకు మిత్రపక్షముగా వ్యవహరించు ఖజ్‌రజ్ తెగయేనా? అని మరల ప్రశ్నించిరి. అందుకు వారు అవును అని సమాధాన

మిచ్చిరి. ఆ తరువాత హుజూర్ (స) కొద్ది సేపు మీరు ఇక్కడ కూర్చొని నా మాటలు వినగలరా?అని ప్రశ్నించిరి. వారు ముందే హుజూర్ (స)ను గూర్చి విన్నందున, పైగా హుజూర్ (స) వాగ్దానముల పట్ల వారి మనస్సులో ఆసక్తి కల్గినందున వారు హుజూర్ (స) మాటను గౌరవిస్తూ అక్కడే కూర్చొని హుజూర్ (స) సందేశమును ఆసక్తిగా వినసాగిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వాసులకు “దేవుని అధికారం మరొకసారి భూమండలంపై బహిర్గతం కానున్నది. ప్రపంచం నుండి విగ్రహాలు వేరు చేయబడును. ఏకేశ్వరత్వం ప్రపంచములో స్థిరపర్చబడును. సత్యము ధర్మములు ప్రపంచములో మరొకసారి ప్రజ్వరిల్లును అని తెల్పి మీరు ఈ వైభవోపేతమైన అనుగ్రహాన్ని స్వీకరించుటకు సిద్దముగా ఉన్నారా? అని ప్రశ్నించగా, హుజూర్ (స) సందేశాన్ని విని, ప్రభావితులైనందున వారు మీ బోధనలను మేము స్వీకరిస్తున్నాము కాని మదీనా వాసులు ఇస్లాం ధర్మమునకు అశ్రయమున్విగలరా? లేదా? అనే విషయంను గూర్చి మేము మా ప్రాంతానికి వెళ్ళి మా తెగవారితో సంప్రదింపులు జరిపి వచ్చే సంవత్సరము మేము మా తెగ వారి నిర్ణయాన్ని మీకు తెలియజేస్తాము అని సమాధానమిచ్చి, వీరు తిరిగి మదీనాకు వెళ్ళిపోయిరి. అక్కడ వారు తమ బంధువు, మిత్రువులతో ఈ బోధనలను గూర్చి చర్చించడం ప్రారంభించారు. ఆ కాలంలో మదీనాలో ఔస్ మరియు ఖజ్రజ్ అనే రెండు అరబ్ తెగలతో పాటు బనూ ఖురైజా, బనూ నజీర్, బనూ ఖైన్ఖాఅ అనే మూడు యూద తెగలు జనజీవనం సాగిస్తుండేవి. ఔస్ మరియు ఖజ్రజ్ తెగలు పరస్పరం పోరాడుకునేవి. ఈ పోరాటంలో బనూ ఖురైజా మరియు బనూ నజీర్లు ఔస్ తెగకు, బనూ ఖైన్ఖాఅ ఖజ్రజ్ తెగకు మిత్రపక్షకులుగా వ్యవహరించేవారు. శతబ్దాల పోరాటం తరువాత పరస్సరం సంధి కుదుర్చుకోవాలనే ఆలోచనలు ఇరుతెగలలో కలుగుచుండెను. చివరికి ఇరుతెగల వారి సలహాలు సంప్రదింపుల మేరకు ఖజ్రజ్ తెగకు నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ను మదీనాకు రాజుగా ఎన్నుకొనుటకు ప్రజలందరు అంగీకరించిరి. యూదులతో ఉన్నటు వంటి అనుబంధము వలన ఔస్ మరియు ఖజ్రజ్ తెగల వారు బైబిల్లో ఉన్నటువంటి భవిష్యవాణులను వింటుండేవారు. యూదులు తమ కష్టాలను, బాధలను వారికి తెలియజేసుకుంటూ, మూసా ప్రవక్తను పోలినటువంటి ఒక ప్రవక్త అవతరించునని, వారి అవతరణ సమయం కూడ సమీపంలో ఉన్నదని కూడ వారికి తెలియజేసేవారు. వారు అవతరించిన తరువాత చివరికి మరల తామే ప్రపంచముపై ఆధిక్యతను చాటెదమని, యూదుల శత్రువులు నాశనమైపోవుదరని కూడ చెప్పుకొచ్చే వారు. మదీనా ప్రజలు ఆ హాజీల నుండి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణను గూర్చి వినగానే హుజూర్ (స) సత్యత వారి హృదయాలలో స్థిరపడిపోయింది. ఫలితముగా మదీనా ప్రజలు హుజూర్(స)ను బహుశా ఈ ప్రవక్త యూదులు తెల్పిన ప్రవక్తయేనని భావించసాగిరి. అలా అనేక మంది నవయువకులు ఈ ప్రవక్తృత్వ సందేశమును విని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల సత్యతకు ప్రభావితులైయ్యారు. వారు యూదుల నుండి విన్నటువంటి భవిష్యవాణులు వారి విశ్వాసానికి, వారి నమ్మకానికి ఇలా దోహదపడ్డాయి. అందువలన తరువాత సంవత్సరం మరల హజ్ యాత్రకు మదీనా వారు వెళ్ళారు. ఈ సంవత్సరం మదీనా నుండి 12 మంది ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును స్వీకరించాలనే ఉద్దేశముతో హజ్ యాత్రకు బయలు దేరారు. వారిలో పది మంది ఖజ్రజ్ తెగకు చెందినవారు కాగా, ఇద్దరు మాత్రం ఔస్ తెగకు చెందినవారు. మనాలో వారు హుజూర్ (స)ను కలిసారు. వారు హుజూర్ (స) చేతిపై అల్లాహ్ను తప్ప మరెవరిని ఆరాధించమని, దొంగతనం చేయమని, దుర్మార్గములు చేయమని, తమ కుమార్తెలను హతమార్చమని, పరస్పరం అసత్య ఆరోపణలు చేసుకోమని, దేవుని ప్రవక్త విషయంలోగాని, వారి బోధనల విషయంలో గాని అవిధేయతను ప్రదర్శించమని బైఅత్ చేశారు.

వీరు తిరిగి మదీనాకు వెళ్ళిన తరువాత తమ తెగలో ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రచారం చేయడం ప్రారంభించారు. మదీనాలోని తమ గృహాలలో ఉన్నటువంటి విగ్రహాలను తీసి బయట పడవేశారు. విగ్రహాల ముందు తల వంచి నడిచేవారు తలలు ఎత్తుకొని నడవడం ప్రారంభించారు. దేవుని ముందు కాకుండా మరెవరి ముందు కూడ వారి నుదటి వంగుటకు సిద్దముగా లేకుండెను. శతబ్దాల స్నేహం, శతబ్దాల ప్రచారంతో వారు తీసుకరాని మార్పును ఇస్లాం ధర్మము కేవలం కొన్ని రోజులలోనే తీసుకరావడంను చూసి మదీనా యూదులు ఆశ్చర్యపోయారు. ఏకేశ్వరవాదం మదీనా ప్రజల హృదయాలలో స్థిరపడిపోసాగింది. ఒకరి తరువాత మరొకరు ముసల్మానుల వద్దకు వచ్చి మీ ధర్మమును మాకు నేర్పించమని కోరేవారు. కాని మదీనాకు చెందిన నూతన ముసల్మానులకు స్వయముగా ఇస్లాం బోధనలను గూర్చిన పరిజ్ఞానం లేకుండెను. పైగా వందలు, వేల సంఖ్యలో ఆసక్తి గల మదీనా ప్రజలకు ఇస్లాం బోధనలను వివరముగా బోధించుటకు సరిపడ ముసల్మానులు లేకుండెను. అందువలన వారు మక్కాకు ఒక వ్యక్తిని పంపించి, ఒక ప్రచారకుడిని పంపగలరని దరఖాస్తు చేసుకొనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన అనుచరుడైన హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి)ను ఇస్లాం బోధనలను నేర్పించుతూ. ఇస్లాం ప్రచారం చేయుటకు మదీనాకు పంపారు. ఇస్లాం ప్రచారం కొరకు మక్కా నుండి బయటికి పంపిన మొట్ట మొదటి ముబల్లిఘ్గా ముస్అబ్ రజియల్లాహు అన్హు చరిత్రలో నిలిచిపోయారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 214-216).

మరొక చోట ఈ విషయమును గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి:

మదీనా ప్రజలకు ఇస్లాంను గుర్చి తెలియగా, ఒక హజ్ యాత్ర సమయంలో మదీనా ప్రజలలో కొందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయ్యి, హుజూర్ (స) సత్యతను స్వీకరించారు. తరువాత వారు మదీనాకు తిరిగి వెళ్ళి తమ తెగల వారికి “ఏ ప్రవక్త అవతరణను గురించి యూదులు మనకు తెలుపుతూ వచ్చారో ఆ ప్రవక్త మక్కాలో అవతరించినాడు” అని తెలియజేశారు. ఫలితముగా వారి హృదయాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఆసక్తి పెరిగిపోయింది. వారు తదుపరి సంవత్సరం హజ్ యాత్ర సమయంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపారు. ఆ బృంద సభ్యులు హుజూర్ (స)తో చర్చలు జరిపిన తరువాత హుజూర్ (స)ను విశ్వసించి, ఆపై హుజూర్ (స) బైఅత్ చేశారు. ఆ కాలంలో హుజూర్ (స) మక్కాలో ఎంతో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. కావున వారి భేటి మక్కా వారికి తెలియకుండా గోప్యముగా ఉన్నటువంటి ఒక లోయలో ఏర్పాటు చేశారు. అక్కడే వారు బైఅత్ చేశారు. అందుకే ఆ బైఅత్ను బైఅతే అక్బా అని పిలుస్తారు. అక్బా అనే పదానికి కఠినమైన మార్గం గల ఒక లోయ లేదా కఠినమైన మార్గం గల ఒక పర్వత ప్రాంతం అనే అర్థాలు గలవు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మదీనాలో ఉన్నటువంటి విశ్వాసుల జమాఅత్కు పర్యవేక్షకులుగా నియమించారు. ఆపై ఇస్లాంను వ్యాపింపజేయాలని వారికి హితబోధ చేస్తూ, వారికి సహకరించుటకు హుజూర్ (స) నవయువకుడైన ఒక అనుచరుడు ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను మదీనాలో ఉన్నటు వంటి ముసల్మానులకు ఇస్లాం బోధనలు నేర్పించుటకు పంపారు.... వారు మదీనాకు తిరిగి వెళ్ళుచు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒకవేళ మీరు మక్కాను వీడవలసి వచ్చినచో మదీనాకు ప్రస్థానం చేయగలరని ఆహ్వానించి వెళ్ళిపోయిరి. వీరు మదీనాకు చేరుకున్న కొన్ని రోజులకే ప్రజలలో ఇస్లాం వ్యాపించింది. ఫలితముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరి కొంత మంది అనుచరులను మదీనాకు పంపారు. వారిలో హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు కూడ గలరు. ఆ తరువాత ప్రస్థానం చేయుటకు అనుమతి లభించగా హుజూర్ (స) స్వయముగా మదీనాకు చేరుకున్నారు. హుజూర్ (స) మదీనాకు ప్రస్థానం చేసిన కొద్ది రోజులలోనే మదీనాలో ఉన్నటువంటి అన్యారాధులలో అనేకులు ఇస్లాంను స్వీకరించారు. (తఫ్సీరే కబీర్, సంపుటి 1, పుట 171), (ప్రాంగ్ సీరత్ పుట 203, “అక్బా” అజ్వార్ అకాడమి పబ్లికేషన్స్ కరాచి 2003).

మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి మరియు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ రజి ల మధ్య సోదరబాంధవ్యంను నెలకొల్పారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 88, ముస్అబ్ బిన్ ఉమైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో ముహాజిర్ల పతాకము హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి వద్దనే ఉండేది. బదర్ యుద్ధములో ముహాజిర్ల పతాకమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కు అప్పగించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 89, ముస్అబ్ బిన్ ఉమైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

మరొక కథనము ప్రకారం హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఉహద్ యుద్ధములో కూడ ముహాజిర్ల పతాకము హజ్రత్ ముస్అబ్ బిన్ఉమైర్ రజి వద్దనే ఉండేదని తెల్పుచూ ఈ విధముగా వ్రాసారు:

" రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లామీయ సైన్యాన్ని క్రమబద్ధీకరించారు. వివిధ ఆయుధాలు గల బృందాలకు వేరు వేరు సైన్యాధికారులను నియమించారు. ఆ సమయంలో హుజూర్ (స)కు ఖురైష్‌ల సైన్యపు పతాకము తల్హా చేతిలో ఉన్నట్లు సమాచారం అందినది. ఖురైష్‌లలోనే అత్యంత గొప్ప వంశస్థులుగా భావించబడే ఖిస్సా బిన్ కలాబ్ ఏర్పాటు చేసిన వ్యవస్థను అనుసరించి యుద్ధాలలో ఖురైష్‌ల పతాక నాయకత్వంను వహిస్తున్నటు వంటి వంశ పారంపర్యానికి చెందిన వారు తల్హా. ఈ విషయం తెలియగానే హుజూర్ (స) మనం కూడ మన జాతి విధానానికి కట్టుబడే ఉన్నామని తెలియజేస్తూ హజ్రత్ అలీ రజి చేతిలో ఉన్నటు వంటి ముహాజిర్ల పతాకమును తీసుకొని హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కు అప్పగించారు. వీరి కుటుంబం కూడ తల్హా వంశానికి చెందిన కుటుంబమే. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్, పుట 488, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి)

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ఉహద్ యుద్ధములో వీరమరణం పొందారు. ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు వరసలో నిలబడి యుద్ధం చేస్తున్నారు. అలా యుద్ధం చేస్తూనే వీరమరణంను పొందారు. వీరిని ఇబ్నే ఖమియ్య హతమార్చెను. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 383, ఘుజ్వ ఉహద్, ముఖ్తల్ ముస్అబ్ బిన్ ఉమైర్ ప్రచురణ దార్ ఇబ్నే హజమ్, బేహ్రూత్ 2009)

చరిత్రలో ఇలా పేర్కొనబడింది. ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి పతాక రక్షణ హక్కును వందశాతం చెల్లించారు. ఉహద్ యుద్ధ రోజున హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు అన్హు పతాకమును చేత పట్టుకొని యుద్ధము చేయసాగిరి. గుర్రముపై యుద్ధము చేస్తున్న ఇబ్నే ఖమియ్య మెరుపుదాడి చేస్తూ హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు తాలా పతాకము పట్టుకున్నటు వంటి కుడి భుజంపై బలంగా ఖడ్గంతో దాడి చేసి భుజాన్ని వేరు చేసెను. అప్పుడు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి **వమా ముహమ్మదున్ ఇల్లా రసూల్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి ర్రుసుల్** అనే సూక్తిని పఠించెను. ఆ తరువాత పతాకమును ఎడమ చేతితో పట్టుకొనెను. ఇబ్నే ఖమియ్య ఎడమ భుజంపై కూడ దాడి చేసి భుజాన్ని వేరు చేసెను. అప్పుడు వారు రజి తమ రెండు మొండి భుజాల ద్వారా ఇస్లామీయ పతాకమును తమ చాతికి అధిమిపట్టుకొనిరి. ఆ తరువాత ఇబ్నే ఖమియ్య మూడవ సారి భర్చితో దాడి చేసెను. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు చాతిలో భర్చిని దింపగా అది విరిగి పోయింది. ఫలితముగా హజ్రత్ ముస్అబ్ రజి వెంటనే కుప్పకూలి పోయెను. ఆ దృశ్యాన్ని చూసి బనూ అబ్దుద్దార్‌కు చెందిన ఇద్దరు యువకులు సువైబిత్ బిన్ సఅద్ బిన్ హర్‌మిలా మరియు అబూ రోమ్ బిన్ ఉమైర్ ముందుకు వచ్చి పతాకమును కాపాడుటకు ప్రయత్నించిరి. ఆ క్రమంలో అబూ రోమ్ బిన్ ఉమైర్‌కు ముందుగా పతాకము దక్కడంతో వారే యుద్ధం ముగిసేవరకు ఆ పతాకమును పట్టుకొనిరి. చివరికి ముసల్మానులకు విజయం చేకూరింది, ముసల్మానులు క్షేమముగా మదీనాకు చేరుకున్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 89, ముస్అబ్ బిన్ ఉమైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

వీరమరణం పొందిన నాటికి హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వయస్సు 40 సంవత్సరాలు లేదా అంతకు మించి ఉండవచ్చును. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 5, పుట 176, ముస్అబ్ బిన్ ఉమైర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

ఈ ఘటనను వివరిస్తూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు: ఖురైష్‌ల సైన్యం సుమారుగా నలువైపుల నుండి చుట్టుముట్టింది. ఆపై నిరంతర దాడులతో ముసల్మానులపై ఒత్తిడి పెంచసాగింది. బహుశా కొంత సమయం తరువాత ముసల్మానులు తమను తాము నిలదొక్కు కొనుటకు ప్రయత్నించేవారు కావచ్చు. కాని అబ్దుల్లాహ్ బిన్ ఖమియ్యా అనబడే ఖురైష్‌ల ఒక వీర సైనికుడు ముసల్మానుల పతాకపు నాయకత్వమును వహిస్తున్నటు వంటి ముస్అబ్ బిన్ ఉమైర్‌రజి పై ఒక్కసారిగా మెరుపు దాడికి పాల్పడెను. అతడు తన ఖడ్గపు దాడితో వారి కుడి చేతిని నరికివేసెను. ముస్అబ్ రజి వెంటనే తమ ఎడమ చేతితో పతాకమును పట్టుకొని ఇబ్నే ఖమియ్యతో పోరాడుటకు ముందుకు కదిలెను. కాని ఇంతలోనే అతడు మరోక దాడి చేసి వారి ఎడమ చేతిని కూడ నరికి వేసెను. అప్పుడు ముస్అబ్ బిన్ ఉమైర్ రజి తన తెగిపోయిన రెండు చేతులతో పడిపోతున్న ఇస్లాం పతాకమును నిలబెట్టుకు ప్రయత్నిస్తూ దానిని తన చాతికి అదిమి పెట్టి పట్టుకొనిరి. అందుకు ఇబ్నే ఖమియ్య మూడవ సారి దాడి చేసెను. ఈసారి ముస్అబ్ బిన్ ఉమైర్ రజి తమ ప్రాణాలను వీడి వీరమరణం పొందినారు. వెంటనే మరొక ముసల్మానుడు ముందుకు వచ్చి పతాకమును పట్టుకొనెను. కాని ముస్అబ్ బిన్ ఉమైర్ రజి రూపురేఖలు వస్త్రాధారణ ఇంచు మించు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోలి ఉన్నందున ఇబ్నే ఖమియ్య బహుశా అతడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినని భావించి లేదా ముసల్మానుల శక్తి బలహీనపర్చుటకు లేదా మోసం చేయుటకు ఉద్దేశపూర్వకముగానే తాను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినాడని ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వీరమరణం పొందుతూ నేలకు ఒరుగుచున్నప్పుడు గట్టిగా అరిచెను. ఈ అరుపుల వలన ముసల్మానులలో ఉన్నటువంటి కొద్ది పాటి ధైర్యం కూడ సన్నగిల్ల సాగింది. ఫలితముగా సైన్యం మొత్తం చెల్లాచెదురైంది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 496).

ఉహద్ యుద్ధములో ముసల్మానులు ధైర్యం కోల్పోవుటకు ఈ ఘటనను కూడ ఒక కారణముగా చెప్పుకోవచ్చును. కాని తరువాత అందరు ఏకమయ్యారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి శవంను సందర్శించుటకు వచ్చినప్పుడు వారి శవం వెల్లకిలా పడి ఉండెను. అప్పుడు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్ద నిలబడి **మినల్ మోమినీన రిజాలున్ సదఖూ మా ఆ హదుల్లాహ అలైహి ఫమిన్‌హుం మన్ ఖజా నహబహు వ మిన్‌హుం మిన్ యంతజిరు వమా బద్దలూ తబ్‌దీలా** (అహ్జాబ్ :24) అనే సూక్తిని పఠించారు. అనగా విశ్వాసులలో కొందరు అల్లాహ్‌తో చేసిన వాగ్దానమును

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

పూర్తి చేసి చూపారు. కావున వీరిలో కొందరు తమ మొక్కుబడులను నెరవేర్చిన వారు కూడ గలరు. వారిలో మరి కొందరు వేచి యున్నారు. వారు తమ విధానంలో ఏమాత్రం మార్పు చేసుకోలేదు. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా తెల్పిరి. ఇన్న రసూలల్లాహి యష్అదు అన్నకుము షుహదాఉ ఇందల్లాహి యౌమల్ ఖియామతి. అనగా ప్రళయ దినమున కూడ మీరు దేవుని సన్నిధిలో అమరులేనని దేవుని ప్రవక్త సాక్షిమిస్తున్నాడు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశిస్తూ వీరిని సందర్శించు కోండి, వీరికి సలాంలు తెలుపండి. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటువంటి దేవునిపై ప్రమాణం! ప్రళయ దినము వరకు వీరికి ఎవరు సలాంలు తెల్పినను వారికి వీరు తిరిగి సమాధానము నిచ్చెదరు అని తెల్పిరి. హ॥జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి సోదరులు హ॥జ్రత్ అబూ రోమ్ బిన్ ఉమైర్, హ॥జ్రత్ సువైబిత్ బిన్ సఅద్ మరియు హ॥జ్రత్ ఆమిర్ బిన్ రబీఅలు హ॥జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు అన్హును సమాధిలోకి దించారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 89–90, ముస్అబ్ బిన్ ఉమైర్, ప్రచురణ దారుల్ కుతుబల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హ॥జ్రత్ మిర్జాబషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసారు: "ఉహద్ రోజున వీరమరణం పొందిన అనుచరులలో హ॥జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ఒకరు. వీరు ముహాజిర్లలో అందరి కంటే ముందు ఇస్లామీయ ముబల్లిఘ్‌గా మదీనాకు వచ్చారు. మూర్ఖత్వ కాలంలో కూడ ముస్అబ్ బిన్ ఉమైర్ మక్కాలో ఉన్నటువంటి నవయువకులలో అందరి కంటే ఎక్కువ విలువైన, ఉన్నతమైన దుస్తువులను ధరించేవారు. ఎంతో ఐశ్వర్యవంతులు. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కావున ఒక కథనములో ఈ విధముగా గలదు. ఆం హ॥జ్రత్ సల్లల్లహు అలైహి వసల్లం వారి శరీరంపై ఒక వస్త్రమును చూడగా, ఆ వస్త్రము అతుకులు వేయబడి ఉండెను. ఆ సమయంలో హుజూర్ (స) కు ముస్అబ్ విలాసవంతమైన జీవితం గుర్తుకు రాగా, హుజూర్ (స) కన్నీరు పర్యంతమయ్యారు. ఉహద్ యుద్ధంలలో ముస్అబ్ రజి వీర మరణం పొందగా, వారి వద్ద వారి శరీరాన్ని కప్పి పుచ్చుటకు సరిపడు వస్త్రము కూడ లేకుండెను. కాళ్ళను కప్పినచో, తల కనిపించేది, తలను కప్పినచో కాళ్ళు కనిపించేవి. అందుకని ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ఆ వస్త్రముతో తలను కప్పిపుచ్చి కాళ్ళను గడ్డితో కప్పి వారిని సమాధి చేశారు. " (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 501, సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) )

సహి బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు. ఒకసారి హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజియల్లాహు తాలా అన్హు గారి ఇఫ్తారి కొరకు అహారము వడ్డించబడెను. వారు ఉపవాసం ఉన్నారు. వారిట్లనిరి. ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వీరమరణం పొందారు. వారు నా కన్న ఎంతో గొప్పవారు. వారు ఒకే వస్త్రములో సమాధి చేయబడ్డారు. ఆ వస్త్రముతో తలను కప్పినచో కాళ్ళు కనిపించేవి. కాళ్ళను కప్పినచో తల కనిపించేది. కథకుడు మరల ఇట్లు తెలిపెను. బహుశా నాకు గుర్తున్నంత వరకు ఇలా కూడ అన్నారు. హంజా వీరమరణంను పొందారు. వారు కూడ నాకన్న గొప్పవారు. ఆ తరువాత వారిట్లనిరి. మాకు ప్రపంచ ఐశ్వర్యములన్నియు అనుగ్రహింపబడ్డాయి. లేదా ఇలా అని ఉండవచ్చును. మాకు ప్రపంచము నంతయు ఇవ్వడం జరిగింది. బహుశా ఈ ప్రపంచములోనే మా సత్కార్యములకు ప్రతిఫలములు ఇవ్వబడుచున్నాయా? అనే భయం మాకు కల్గుతుందని ఆవేదించసాగిరి. ఆ తరువాత వారు ఏడ్చారు. అలా ఏడుస్తూ భోజనం చేయడం మానేశారు. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఇజా లమ్ యూజదు అస్సవాబు వాహిదు హదీస్ 1275).

అల్లాహ్ తాలా పట్ల గల భయభక్తులు మరియు పరలోకములో లభించునట్టి భోగభాగ్యాలు ఇహలోకంలోనే వారికి లభించడంతో వారు భావోద్వేగాలకు గురి అయ్యారు. బహుశా అల్లాహ్ తాలా మాకు ఈ ప్రపంచములోనే మా సత్కార్యములకు ప్రతిఫలాలను ఇస్తున్నారని, పరలోకములో ఆ ప్రతిఫలాలు మరల లభిస్తాయో, లభించవో అని ఆవేదన చెందారు.

హ॥జ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్ రజి ఇలా ఉల్లేఖించిరి. మేము నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మా జన్మస్థలాన్ని విడిచిపెట్టాము. అల్లాహ్ ప్రీతినే మేము ఆశించుచుంటిమి. మా ప్రతిఫలము అల్లాహ్ వద్ద ఉండెను. మాలో కొందరు మృతి చెందారు, వారు తమ ప్రతిఫలాలలో నుండి ఏమియును పొందలేదు. అలాంటి వారిలో హ॥జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ఒకరు. మాలో కొందరికి ఆ ప్రతిఫలాలు అనుగ్రహించబడ్డాయి. వాటిని మేము అనుభవిస్తున్నాము. హ॥జ్రత్ ముస్అబ్ రజియల్లాహు తాలా అన్హు ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందారు. మాకు ఒకే ఒక వస్త్రము లభించినది. దానితో మేము వారిని సమాధి చేశాము. మేము వారి తలను కప్పుటకు ప్రయత్నించగా వారి కాళ్ళు కనిపించేవి. వారి కాళ్ళను కప్పుటకు ప్రయత్నించగా వారి తల కనిపించేది. అప్పుడు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశంతో మేము వారి తలను వస్త్రముతో కప్పిపుచ్చి, వారి కాళ్ళను అజ్ఖర్ అనే గడ్డితో కప్పి వారిని సమాధి చేశాము. (సహి బుఖారి కితాబుల్ జనాయిజ్ బాబ్ ఇజా లమ్ యజిద్ కఫన్........హదీస్ 1276).

తిర్మిజీలో మరొక కథనము ఇలా గలదు: హ॥జ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఇలా ఉల్లేఖించారు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ప్రతి ప్రవక్తకు అల్లాహ్ తాలా 7గురు అత్యంత గౌరవ ప్రధాన మిత్రులను అనుగ్రహించాడు. బహుశా పర్యవేక్షులను ఇచ్చారని తెలిపి ఉండవచ్చును. కాని అల్లాహ్ తాలా నాకు 14 మంది పర్యవేక్షకులను అనుగ్రహించాడని తెల్పిరి. అందుకు, వారు ఎవరని నేను ప్రశ్నించగా, హుజూర్ (స) ఇలా తెల్పిరి. నా ఇద్దరు మనుమలు, జాఫర్, హంజా, అబూబకర్, ఉమర్, ముస్అబ్ బిన్ ఉమైర్, బిలాల్, సల్మాన్, మిఖ్దాద్ , అబూ జర్, అమ్మార, అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, హదీస్ 3785).

హ॥జ్రత్ ఆమిర్ బిన్ రబిఅ ఇలా ఉల్లేఖించారు. వారి తండ్రి ఇలా తెలిపేవారు. హ॥జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి విశ్వసించిన నాటి నుండి ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందు వరకు నాకు మిత్రులుగా, మంచి స్నేహితుడిగా ఉన్నారు. వారు మాతో కలసి రెండు సార్లు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేశారు. ముహాజిర్లలో వారు నా సన్నిహితులు. అతని కన్న ఎక్కువ ఉత్సాహంగా ఉండేవారిని గాని, అతని వలే తక్కువ భేదాభిప్రాయాలు ఉన్న వారిని గాని నేను మరెక్కడ చూడలేదు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 87, ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం నుండి మదీనాకు చేరుకున్న తరువాత హుజూర్ (స) హ॥జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ గారి భార్య అయినా హమ్నా బిన్త్ హజష్‌ను పరామర్శించారు. అనుచరులు ముందుగా వారికి వారి సోదరుడైన హ॥జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ వీరమరణంను గూర్చి తెలియజేయగా, వారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహిరాజీవూన్ అని పలికిరి. మరియు వారి ఉన్నత స్థాయి కొరకు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హ॥జ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: Darga sb, jamat Ahmadiyya Vizag

దుఆ చేసిరి. ఆ తరువాత అనుచరులు వారికి వారి మామ హజ్రత్ హంజా గారి వీరమరణంను గూర్చి తెలియపర్చగా వారు మరల ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పలికి వారి ఉన్నత స్థాయి కొరకు దుఆ చేసిరి. ఆ తరువాత అనుచరులు వారికి వారి భర్త హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ గారి వీరమరణంను గూర్చి తెలియజేయగా, వారు రోదించసాగిరి. ఆపై ఆవేదన చెందిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమే ఆ స్థితిని చూసి మహిళల కోసం వారి భర్తలు ఒక ప్రత్యేక స్థాయిని, స్థానమును కల్గియుంటారు అని తెల్పిరి.(సీరతున్నబ వియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 396, ఘజ్వ ఉహద్, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009).

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ హమ్నా బిన్త్ హజష్‌ను గూర్చి ఈ విధముగా గలదు. వారితో మీ సోదరుడు మృతి చెందినాడని తెలుపగా, వారు అల్లాహ్ అతనిని కరుణించుగాకా! అని పలుకుచూ, ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పఠించెను. ఆ తరువాత అనుచరులు మీ భర్త కూడ మృతి చెందినాడని తెలుపగా అయ్యో! అనిఉచ్చరించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "భార్యకు భర్తతో ఇతరులు ఎవ్వరితో లేనట్టి అనుబంధము ఉంటుంది" అని తెల్పిరి. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ జనాయిజ్, బాబ్ మా జఅ ఫిల్‌బకా అలల్ మైయితి హదీస్ 1590)

ఈ ఘటనను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాతాలా తమ పద్ధతిలో ఇలా తెలిపారు. ఆ పద్ధతిలో హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వీరమరణం మరియు వారి మృతిపై వారి భార్య ఉద్వేగంను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెల్పిరి: " అనుచరులు లేదా అనుచరురాల్లకు చెందిన బంధువులు, మిత్రువులలో ఒకరు ఇద్దరు కన్న ఎక్కువ మంది మృతి చెందినప్పుడు వారికి ఒకే సారి బాధకల్గించ కూడదనే ఉద్దేశంతో నెమ్మది నెమ్మదిగా వారికి ఆ బాధాకర విషయాన్ని తెలియ జేసేవారు. ఈ క్రమంలోనే హజ్రత్ అబ్దుల్లాహ్ సోదరి హజ్రత్ హమ్నాబిన్త్ హజష్ హుజూర్ (స) సన్నిధికి చేరుకోగా, హుజూర్ (స) వారితో ఓ హమ్నా! నీవు సహనంను పాటించుము. దేవునితో ప్రతిఫలమును ఆశించుము అని సూచించిరి. అందుకు వారు ఓ రసూలుల్లాహ్! నేను ఏ విషయంలో ప్రతిఫలమును ఆశించవలెను అని అడిగిరి. అందుకు హుజూర్ (స) మీ మామా గారు హజ్రత్ హంజా గారి విషయంలో అని సమాధానమిచ్చిరి. అప్పుడు హజ్రత్ హమ్నా గారు ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పఠించి, ఘఫరలహు వ రహ్మహు హనియ్యాన్ లహు షహాదతున్ అని దుఆ చేసిరి. ఆ తరువాత హుజూర్ (స) మరల ఓ హమ్నా! సహనంను పాటించుము, దేవునితో ప్రతిఫలమును ఆశించుము అని సూచించిరి. అందుకు వారు ఓ రసూలుల్లాహ్! ఎవరి విషయంలో అని ప్రశ్నించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ సోదరుడైన అబ్దుల్లాహ్ విషయంలో అని సమాధానమిచ్చిరి. అందుకు కూడ హమ్నా గారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పలికి, ఘఫర లహు వ రహ్మహు హనియ్యాన్ లహు షహాదతున్ అని దుఆ చేసిరి. ఆ తరువాత మరల హుజూర్ (స) ఓ హమ్నా! సహనంను వహించుము, దేవుని నుండి ప్రతిఫలమును ఆశించుము అని సూచించిరి. అందుకు వారు ఓ రసూలుల్లాహ్! ఎవరి విషయంలో అని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ (స) ముస్అబ్ బిన్ ఉమైర్ విషయంలో అని సమాధానమిచ్చిరి. అందుకు వారు అయ్యో! అని బాధ పడిరి. ఈ పదాన్ని విన్న తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నిశ్చయముగా భర్తకు భార్యపై చాలా హక్కు ఉంటుంది. మరెవరికి కూడ ఇంతటి హక్కు ఉండదు. కాని నీవు ఆ పదాన్ని ఎందుకు ఉచ్చరించావు అని ప్రశ్నించిరి. అందుకు వారు ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం నాకు అతని పిల్లలు అనాధలుగా మిగిలిపోవడం కనిపించింది, అందుకని నేను ఆవేదన చెందాను, ఆ ఆవేదన వలనే నా నోటి నుండి అలాంటి పదాలు వచ్చాయి అని సమాధానమిచ్చిరి. ఆ సమాధానమును విన్న తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు తాలా అన్‌హు సంతానం కోసం ఓ అల్లాహ్! వారి పెద్దవారు, వారి కుటుంబీకులు వారికి ఎల్లవేళల కరుణాదృక్పథంతో ఉండునట్లు చేయుము, వారితో మంచిగా వ్యవహరించునట్లు చూడుము అని దుఆ చేశారు. (ఖుత్బాతే తాహిర్, ఖిలాఫత్‌కు ముందు పుట 363).

ఆ తరువాత కాలంలో అల్లాహ్ తాలా వారికి అన్ని విధాల సౌకర్యాలను కల్పించాడు. అలా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు ఆమోదించబడ్డాయి. ఇక్కడితో హజ్రత్ ముస్అబ్ రజి ప్రస్తావన ముగిసింది. ఇన్షా అల్లాహ్ తరువాత జుమాలో మరొక అనుచరుడి ప్రస్తావన కొనసాగును.

ఇప్పుడు నేను నేడు వ్యాపిస్తున్నటు వంటి అంటువ్యాధిని గూర్చి అనగా కరోనా వైరస్‌ను గూర్చి జమాఅత్ సభ్యులకు తెలియ జేయుచున్నాను. ప్రభుత్వాలు, అధికార వర్గాలు పదే పదే హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వాలు ఈ విషయంలో తగు జాగ్రతలు తీసుకోవాలని ప్రకటనలు కూడ చేస్తున్నాయి. కావున మనం కూడ అందుకు అనుగుణముగానే అనుసరించవలెను. కొన్ని హోమియోపతి మందులను నేను చాలా రోజుల క్రితమే హోమిపతి వైద్యులను సంప్రదించి ముందు జాగ్రతగా వాడుకోవాలని సూచించాను. వాటిలో కొన్ని వైద్యానికి చెందినవి కూడ గలవు. వాటిని తప్పకుండా ఉపయోగించాలి. ఇదొక సూచన ప్రాయమైన వైద్యం. అంతేగాని వందశాతానికి చెందిన వైద్యమని గాని, హోమియోపతి వారికి ఈ వైరస్‌ను గూర్చి తెలుసు అనిగాని మనం ఖచ్చితముగా చెప్పలేము. ఈ వైరస్‌ను గూర్చి ఇంత వరకు ఎవరికి సరిగా తెలియదు. కాని ఈ వైరస్‌కు అతి సమీపంలో ఉన్నటువంటి లక్షణాల దృష్ట్యా సాధ్యమైనంత వరకు వైద్యం చేయుటకు ప్రయత్నించడం జరుగుతుంది. ఇలాంటి లక్షణాలను పోలిన జబ్బులను అనుసరించి మందులను నిర్ధారించడం జరుగుతుంది. అల్లాహ్ తాలా వీటి ద్వారా కూడ స్వస్థత చేకూర్చుతున్నాడు కావున ఈ మందులను తప్పకుండా ఉపయోగించాలి. కాని ప్రకటనలు చేస్తున్నట్లుగా వీటి ఉపయోగంతో పాటు తగు జాగ్రతలు కూడ తప్పకుండా తీసుకోవాలి.

ఈ విషయంలో తీసుకోవలసిన మొదటి జాగ్రత సమూహా ప్రదేశాల నుండి సాధ్యమైనంత వరకు దూరముగా ఉండాలి. అదే విధముగా మస్జిద్‌కు వచ్చువారు కూడ తగిన జాగ్రతలు తీసుకోవాలి. ఒకవేళ లోలోపల జ్వరం వస్తున్నప్పటికి, లేదా శరీరం శక్తిని కోల్పోవుచున్నట్లు అనిపించిన కూడ లేదా దగ్గు, జలుబు వంటివి ఉన్నచో మస్జిద్‌కు రాకుండా ఉండడమే ఉత్తమమనబడును. మస్జిద్‌కు కూడ కొన్ని హక్కులు గలవు. తన నుండి ఇతరులు ప్రభావితం చెందే జబ్బులు ఉన్నటువంటి ఏ వ్యక్తి కూడ మస్జిద్‌కు రాకపోవడమే మస్జిద్ హక్కును చెల్లించడం అనబడును. కావున అంటువ్యాధులు ఉన్నటు వంటి వ్యక్తులు మస్జిద్‌కు రాకుండ ఉండడం ఉత్తమము. ప్రత్యేకించి నేటి రోజులలో మరియు సాధరణ రోజులలో కూడ తుమ్ములు వచ్చినప్పుడు చేతిని అడ్డుగా పెట్టుకోవలెను. లేదా చేతి రుమాలును అడ్డుగా పెట్టుకోవలెను. కొందరు వ్యక్తులు మాతో నిలబడి ఉంటారు కాని వారు తుమ్మినప్పుడు చేతులను గాని రుమాలును గాని


| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

| ఇమామ్ వాఖ్యములు | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

అడ్డుపెట్టుకోవడం లేదని, వారు గట్టిగా తుమ్మడం వలన కొన్ని తుమ్ము చుక్కలు వచ్చి మాపై పడుతుంటాయని కొందరు నమాజ్ సల్పువారు ఫిర్యాదులు చేస్తున్నారు. ఒక నమాజ్ సల్పువారిపై మరోక నమాజ్ సల్పువారికి హక్కు ఉటుంది. కావున ఇతరులను గూర్చి ఆలోచించాలి. నేను ముందుగా చెప్పినట్లు ప్రత్యేకించి ఈ రోజులలో తగు ముందు జాగ్రతలు తీసుకోవాలి. చేతులను, ముఖమును పదే పదే శుభ్రముగా కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఒకవేళ చేతులు మలినముగా ఉన్నచో ముఖముపై వ్రాసుకోకూడదు. చేతులను ఎల్లప్పుడు శుభ్రముగా ఉంచుకోవాలి. కడుక్కోవాలి. కాని ముసల్మానులమైన మనము ఒకవేళ ఐదు పూటల నమాజ్ సల్పువారమైనచో క్రమం తప్పకుండా వజూ చేసుకొను వారమైనచో ముక్కులో నీళ్ళు పీల్చుకొని వదులుచు ముక్కును శుభ్రం చేసుకున్నచో ఇలా సరైన విధముగా వజూ చేసుకున్నచో ఈ శుభ్రత మనకు ఒక గొప్ప ఉన్నత ప్రామాణికముగా నిలుచును. పైగా ప్రత్యేకించి శుభ్రం చేసుకోవలసిన అవసరం లేకుండును. ఎందుకనగా మార్కెట్ నుండి సంవేద్యీకరణ పరికరాలు కూడ మాయమవుచున్నట్లు తెలుస్తుంది. ప్రజలు గోదాముల నుండే కొనుగోలు చేస్తున్నారు. దుకాణాలకు కూడ చేరడం లేదు. ప్రత్యేకించి ఈ పరిశుభ్రత విషయంలో సహకరించు పరికరాలు అందుబాటులో లేవు. మొత్తానికి వజూ చేసుకున్నచో, సరైన పద్దతిలో వజూ చేసుకున్నచో బహిర్గత శుభ్రత ఉంటుంది. వజూ చేసుకొని నమాజ్ సల్పినచో అది ఆధ్యాత్మిక పరిశుభ్రతకు కారణమవుతుంది. నేటిరోజులలో ప్రత్యేకించి చాలా దుఆలు చేసుకోవాలి. అందుకే దుఆల వైపు చాలా శ్రద్దను చూపవలెను. మస్జిద్‌ల హక్కులను గూర్చి నేను ప్రస్తావించినప్పుడు ఈ విషయాన్ని కూడ ప్రస్తావించదలిచాను. అదేమనగా ప్రత్యేకించి చలి కాలంలో మరియు సాధారణముగా మస్జిద్‌కు ఎక్కువగా సాక్సులు వేసుకొని వస్తుంటారు. అట్టి సాక్సులను ప్రతీరోజు మార్చుకోవాలి. వాటిని మంచిగా ఉతికి ఆరవేసుకోవాలి. సాక్సుల నుండి లేదా పాదాల నుండి వాసన వస్తున్నచో ప్రక్కన నమాజ్ సల్పువారికి దుర్వాసన వస్తుంది. లేదా వెనుక వరుసలో ఉన్నవారు సజ్దా చేయునప్పుడు వారికి దుర్వాసన వస్తుంది. ఈ విషయంలో ప్రత్యేకముగా తగు జాగ్రతలు తీసుకోవాలి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుర్వాసన వచ్చునట్టి ఏ వస్తువును కూడ మస్జిద్‌కు తీసురాకూడదని ఆదేశించారు. కావున పచ్చి ఉల్లిగడ్డలు, పచ్చి వెల్లిగడ్డలు తిని మస్జిద్‌కు రాకూడదు. కొన్ని సందర్భాలలో కొందరికి త్రేన్పులు వస్తుంటాయి. కడుపులో నుండి మరియు నోటి ద్వారా శబ్ధాలు వస్తుంటాయి. వాటి వలన కూడ ఇతరులకు ఇబ్బంది కల్గుతుంది. ప్రక్కనున్న వారికి కష్టముగా అనిపిస్తుంటుంది. పైగా నమాజ్ సల్పువారికి, మస్జిద్ పరిసరాల దృష్ట్యా కూడ ఇబ్బంది కరముగా ఉంటుంది. కావున మస్జిద్‌కు వస్తున్నప్పుడు సువాసనలు పూసుకొని రాగలరనే ఆదేశం గలదు. పచ్చి మాంసంను తీసుకొని మస్జిద్ ముందు నుండి వెళ్ళకూడదని కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. దాని ద్వారా కూడ అక్కడ ఉన్నవారికి దుర్వాసన వచ్చే అవకాశం గలదు. కావున వాతవరణ శుభ్రతతో పాటు, వ్యక్తి గత శుభ్రత కూడ ఒక నమాజ్ సల్పువ్యక్తికి చాలా ముఖ్యం. ఇటువైపు ప్రత్యేకమైన శద్ధను కనబర్చాలి. అంతమాత్రమున ఈ కారణంతో మస్జిద్‌కు రావడమే మానివేయకూడదు. తమ శారీరక పరిస్థితులను చూసుకొని తమ మనస్సు నుండి అభిప్రాయమును సేకరించవలెను. అల్లాహ్ తాలా మనస్సును చూస్తాడనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. కావున ఒకవేళ ఎవరైన అనారోగ్యమునకు గురైనచో అది ఏరకమైన జబ్బు అని వైద్యున్ని సంప్రదించి నిర్ధారించుకున్న తరువాత ఒకటి రెండు రోజులు జాగ్రతలు తీసుకొని ఆ తరువాత కలుసుకోవడం ఉత్తమమం. ఇక చేతులు కలుపుకొను విషయంను గూర్చి తెలియజేయుదును. కరచాలనం చేసుకోకూడదని ఈ రోజులలో ప్రత్యేకముగా చెప్పుకోవడం జరుగుతుంది. ఎవరి చేతులు ఏ విధముగా ఉంటాయెూ ఎవరికి తెలుసును. కరచాలనం చేసినచో ఆత్మీయత అభిమానాలు పెరుగుతాయని అంటు ఉంటారు. కాని నేటి అంటు వ్యాధుల కాలంలో కరచాలనం చేయకుండా ఉండడమే మేలు. నేటి ప్రపంచీకులు గతంలో కరచాలనం చేయడం లేదని, మహిళలతో పురుషులు కరచాలనం చేయడం లేదని, పురుషులతో మహిళలు కరచాలనం చేయడం లేదని ఫిర్యాదులు చేసేవారు. కాని నేడు ఆ ఫిర్యాదులు హాస్యస్ఫదమైనాయి. జర్మనీకి చెందిన చాన్స్‌లర్‌తో వారి ఒక మంత్రిగారు కరచాలనం చేయనని భీష్మించుకొని కూర్చున్నారు. ఈ విషయంపై ఒక జోక్ కూడ పుట్టించారు. ఇక్కడి పార్లమెంట్ సభ్యులు “మేము కరచాలనం చేసేవారమే కాని, ఈ కరోన వైరస్ వలన మేము కరచాలనం చేయడం లేదని, ఇది చాలా మంచి పద్దతి. ఎందుకనగా మన విధానంలో కరచాలనం చేయడమనేదియే లేదు. కేవలం సెల్యూట్ చేయడం, లేదా తలపై ఉన్న టోపిని తీసి వంగడం వంటివి ఇక్కడి ఆచారాలు. కాని ఈ సంప్రాదాయంను అలవర్చుకోవడం జరిగింది” అని తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. మరి కొందరు “ఇక్కడి వారు మహిళలతో కరచాలనం చేయడమే కాకుండా వారిని ముద్దు పెట్టుకోవడానికి కూడ ప్రయత్నిస్తారు. ఈ విధానం మహిళలకు ఇష్టమో కాదో కూడ మనకు సరిగా తెలియదు. ఎలాంటి అవగాహన లేకుండా మనం బలవంతముగా ఇలాంటి చేష్టలు చేస్తుంటాము.” అని వారి తప్పిదాలను కూడ తెల్పినారు. వీరు అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించుటకు సిద్ధముగా లేకుండిరి. అయినా కూడ ఈ అంటువ్యాధి, ఈ జబ్బు వారిని అల్లాహ్ తాలా ఆదేశాల వైపు దృష్టి మళ్ళించింది. కావున ఇక ముందు కూడ వీరు అల్లాహ్ వైపు శ్రద్ధ చూపునట్లు అల్లాహ్ చేయును గాకా!, అల్లాహ్ తాలా ఆదేశాలను వీరు విభేదిస్తుంటారు. మనం ప్రేమతో, అప్యాయతతో వారికి ఇస్లాంలో సలాం చేయడం తప్ప పురుషులు స్త్రీలతో, స్త్రీలు పురుషులతో కరచాలనం చేయుటకు అనుమతి లేదని నచ్చజెప్పినప్పుడు వారు హేళన చేసేవారు. కాని నేడు ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ సంస్థలలో కరచాలనం చేయుటను ఎంతో కఠినముగా వ్యతిరేకిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. మా బోధనలు ఇలా ఉన్నాయని మనం ఎంతో ప్రేమగా సున్నితముగా తెలియజేసే వారము. కాని ఇప్పుడు వీరు కరోనా వైరస్ భయంతో చాలా జాగ్రతలు పాటిస్తున్నారు. ఇలా జాగ్రతలు పాటించెటప్పుడు కనీసం మానవత్వంతో కూడ ఆలోచించడం లేదు. మొత్తానికి ఈ వైరస్ వారి సంస్కరణకు ఒక పునాదిలా నిలిచింది. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ సంస్కరణ వారిని అల్లాహ్ తాలా వైపు తీసుకెళ్ళు నది కావలెను. ఈ వైరస్ ఏ ఏ దేశాలలో వ్యాపిస్తుందో, ఏ స్థాయిలో వ్యాపిస్తుందో, అల్లాహ్ తాలా ఈ వైరస్ ద్వారా ఏమి కోరుకుంటున్నాడో అల్లాహ్‌కే తెలియును. కాని ఈ వ్యాధి మాత్రం దేవుని ఆగ్రహం వలన వ్యాపిస్తుంది. నేటి కాలంలో రకరకాల అంటువాధులు, భూకంపాలు, తూఫాన్‌లు, విచిత్రమైన జబ్బులు వస్తున్నాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ తరువాత ఈ విపత్తులు చాలా ఎక్కువగా బహిర్గత మవుచున్నాయి. కావున అల్లాహ్ తాలా విధి ఆటలోని దుష్పరిణామాల నుండి కాపాడబడుటకు అల్లాహ్ తాలా ఆస్థానంలో మోకరిల్లుట చాలా




అని వార్యము. ప్రతీ అహ్మదీయుడు ఈ రోజులలో ప్రత్యేకించి దుఆలు చేయవలెను. తమ అంతర్గత బహిర్గతలను చక్కదిద్దుకొనుటకు అన్ని విధాలుగా ప్రయత్నించవలెను. ప్రపంచీకుల కొరకు కూడ దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనం చూపుగాకా!, దేవున్ని మరిచిపోయి ప్రపంచికతలో అధికముగా లీనమవడంకు బదులుగా తమ సృష్టికర్తను గుర్తించు వారలను చేయుగాకా!.

ఇప్పుడు నేను కొన్ని పరోక్ష పార్థివ జనాజ నమాజ్‌లను చదువించెదను. ముందుగా చి॥ తంజీల్ అహ్మద్ బట్ తండ్రి అఖీల్ అహ్మద్ బట్ గారిది. ఇతడు 11 సంవత్సరాల చిన్న బాలుడు. ఫిబ్రవరి 27, 2020న మృతి చెందాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. నా దృష్టిలో ఇది సాధారణ మరణం కాదు. వీర మరణం అనబడుతుంది. తంజీల్ అహ్మద్ బట్ గారి వివరణ ఇల గలదు. వీరు షాహిద్ రా వీధి, దిల్లిగేట్ లాహోర్‌లో ఉంటున్నారు. పొరుగున ఉన్నటు వంటి మహిళ ఫిబ్రవరి 27న ఎంతో క్రూరముగా హత్య చేసింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మౌల్వీల ఫత్వాల వలన పాకిస్తాన్‌లో ఏదో ఒక కారణంతో అహ్మదీయులను చాలా తేలికగా హత్యలు చేస్తున్నారు. ఈ హత్య కూడ ఆ కోవకు చెందినదే. ఈ కారణం చేతనే నేను ఈ చి॥ని అమరులలో పరిగణిస్తున్నాను. కారణం ఏమైనను మొత్తానికి అహ్మదీయుల పైన ఉన్నటు వంటి ఈర్ష, అసూయల వలనే ఈ హత్య జరిగింది. ఇందులో ఈ బాలుడి తప్పిదమేమిలేదు. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు ఈ ఘటనకు చెందిన వివరాలు ఇలా గలవు. చి॥ తంజీల్ అహ్మద్ బట్ గారి తల్లి ఫిబ్రవరి 27న తమ పొరుగున ఉన్నటు వంటి ఇంటి నుండి ఆ చి॥ గారి చిన్న చెల్లెల ఆట బొమ్మలను తీసుకొని రమ్మని పంపినది. ఆ బొమ్మలను ఆ బాలిక వారి ఇంట్లో వదిలి పెట్టి వచ్చింది. ఆ ఇంటికి వచ్చిపోవడాలు కూడ ఉన్నాయి. వారు ఎందుకు అలా చేశారో దేవునికి తెలుసు. ఒక రోజు ముందు వారి ఇంట్లో వదిలి పెట్టి వచ్చింది. అందుకని ఆ బాలుడిని పంపి ఆ బాలుడి చిన్న సోదరి బోమ్మలను తీసుకర్మని చెప్పింది. చాలా సమయం గడిచినప్పటికి ఆ బాలుడు తిరిగి రాకపోవడంతో తల్లి స్వయముగా పొరుగు వారింటికి వెళ్ళింది. ముందుగా పొరుగా వారు చాలా సమయం వరకు తలుపులు తెరువలేదు. చాలా సేపు తలుపులు కొట్టిన తరువాత తలుపులు తీయడం జరిగింది. పిల్లవాడిని గూర్చి అడుగగా, ఆ బాలుడు బొమ్మను తీసుకొని వెళ్ళిపోయాడని సమాధాన మిచ్చారు. వెంటనే ఆ బాలుడి తల్లి తన భర్త అఖీల్ అహ్మద్‌కు ఫోన్ చేసి జరిగిన విషయంను తెల్పింది. వారు వెంటనే జమాఅత్ సహకారంతో బాలుడిని వెదకడం ప్రారంభించారు. పైగా పోలీస్ స్టేషన్‌లో కూడ ఫిర్యాదు చేశారు. ఆ తరువాత వీధిలో ఉన్నటు వంటి సి. సి. టీ. వి కెమెరాను పరిశీలించగా అందులో ఆ బాలుడు పొరుగు వారి ఇంటికి వెళ్ళడం కనిపించింది, కాని తిరిగి రావడం కనిపించలేదు. అందుకు పోలీస్‌ల సహకారంతో వారి ఇంటిని జల్లడ పట్టారు. అప్పుడు ఒక ఇనుప పెట్టెలో ఆ బాలుడి శవం లభించింది. హత్య చేసిన భార్య, భర్తలు ముందుగానే పోలీస్‌లకు హత్య చేసినట్లుగా అంగీకరించారని, శవాన్ని ఇనుప పెట్టెలో దాచినట్లుగా చెప్పి లొంగిపోయారనే విషయాన్ని ఒక పోలీస్ వీరికి తెలియజేశాడు. ఆ పొరుగున ఉన్నటు వంటి మహిళ ఇంటి యజమాని కుమారుడితో కలసి ఆ బాలుడిని హత్య చేసింది. ఆ తరువాత చేసిన నేరాన్ని ఆ మహిళ ఒప్పుకొని లొంగిపోయింది. చి॥ తంజీల్ అహ్మద్ నవంబర్ 20, 2020న లాహోర్‌లో జన్మించాడు. ఈ బాలుడు తహ్‌రీఖే వఖ్ఫే నౌలో పాల్గొన్నాడు. అత్ఫాలుల్ అహ్మదియ్యా శాఖలో ఎంతో చురుకుగా వ్యవహరించేవాడు, జమాఅత్ కార్యక్రమాలలో క్రమం తప్పకుండా పాల్గొనేవాడు. తన తరగతిలోనే అందరికన్న తెలివైన విద్యార్థి. నాలుగవ తరగతి చదువుచున్నాడు. అతని మరణం తరువాత అతని పరీక్ష ఫలితాలు వెలువడగా, 750లో 729 మార్కులను సాదించి తరగతి లోనే మొదటి స్థానమును కైవసం చేసుకున్నాడు. ఈ చి॥ తల్లి ఇలా తెల్పినది. తంజీల్ అహ్మద్ నా పిల్లలలో అందరి కంటే ఎక్కువ విధేయతను ప్రదర్శించే వాడు. ఏ పని చేసిన ముందుగా నా నుండి అనుమతి తీసుకొన్న తరువాతనే ఆ పని ప్రారంభించేవాడు. పొరుగువారు లేదా పదవి దారులలో ఎవరైన ఏదైన పని చెప్పినచో వెంటనే వారి పని చేసి పెట్టేవారు. ఎప్పుడు కూడ పని చేయనని తిరస్కరించే వాడు కాదు. చివరికి హత్య చేసిన మహిళ కూడ ఈ బాలుడితో అనేక సార్లు చిన్న చిన్న పనులు చేయించుకున్నది. ఈ బాలుడు ఆ పొరుగు వారి పట్ల కూడ విధేయత ప్రదర్శించేవాడు. పాఠశాల ఉపాధ్యాయులు, జమాఅత్ పదవి దారులు ఆ బాలుడితో చాలా సంతోషంగా ఉండేవారు. ఎల్లప్పుడు ఈ బాలుడిని కొనియాడేవారు. ఎం.టి.ఏ కార్యక్రమాలను క్రమం తప్పకుండా చూసేవాడు. ప్రత్యేకించి పిల్లల కార్యక్రమాలను, జుమా ప్రసంగాలను వీక్షించేవాడు. నమాజ్ సల్పుటకు ఎంతో శ్రద్ధతో, క్రమం తప్పకుండా మస్జిద్‌కు వెళ్ళేవాడు. ఏ రోజైన వారి తండ్రి గారు ఫ్యాక్టరీ నుండి అలసిపోయి ఇంటికి వచ్చి, నమాజ్ కొరకు మస్జిద్ వెళ్ళుటకు అలసత్వం ప్రదర్శించినచో ఈ బాలుడు పట్టుబట్టి వారిని మస్జిద్‌కు తీసుకవెళ్ళే వాడు. ఈ బాలుడు తన జ్ఞాపకార్థంగా తండ్రి అఖీల్ బట్, తల్లి నాయిలా అఖీల్, నలుగురు అన్నా చెల్లలను వదిలి వెళ్ళెను. ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. అల్లాహ్ తాలా అతనిని తన ప్రేమ భరితమైన ఆశ్రయంలో చోటునిచ్చు గాకా!, హంతకులకు కఠిన శిక్ష విధించుగాకా!, తల్లి దండ్రులకు సహనం ఓర్పు అందించుగాకా!

రెండవ జనాజ బ్రిగేడియర్ బషీర్ సాహెబ్, మాజి జిల్లా అధ్యక్షులు రావల్ పిండి గారిది. వీరు డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారి కుమారులు. ఫిబ్రవరి 16న రావల్ పిండిలో 87 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వీరు వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి శ్రీమతి, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తేలు గలరు. బ్రిగేడియర్ బషీర్ గారు 1931లో గుజ్‌రాత్ జిల్లాలోని ఎంతో వినమ్రులైన ఒక కుటుంబంలో జన్మించారు. వీరి తండ్రి గారు డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు స్వయముగా బైఅత్ చేసి ఇస్లాం అహ్మదియ్యలో చేరినారు. ప్రారంభ విద్యాభ్యాసం ఖాదియాన్‌లో పూర్తి చేశారు. బ్రిగేడియర్ గారు 1947లో 10వ తరగతి ఉత్తీర్ణులైనారు. 1952లో పాకిస్తాన్‌లోని మిల్ట్రి అకాడమీ యొక్క సిక్స్ లాంగ్ కోర్స్‌లో పాకిస్తాన్ సైన్యంలో శిక్షణ తీసుకొన్నారు. 1982లో సైన్యంలో బ్రిగేడియర్ స్థాయిలో పదవి విరమణ పొందారు. ఆ తరువాత చాలా కాలం వరకు ఇస్లామాబాద్‌లో ఫాలసి ఇన్స్టిట్యూట్‌లో నిర్వాహకుడిగా సేవలందించారు. అలా వారికి 66 సంవత్సరాల వరకు దేశానికి సేవ చేయు భాగ్యము లభించింది.

జమాఅత్ సేవల దృష్ట్యా చూసినచో బ్రిగేడియర్ గారిని నేను 2012లో రావల్ పిండి జమాఅత్‌కు అమీర్‌గా నియమించాను. అలా వీరు ఫిబ్రవరి 9, 2020 వరకు రావల్ పిండి నగరానికి మరియు జిల్లాకు అమీర్‌గా సేవలందించారు. 1979లో వీరి బదిలి రావల్ పిండికి అయ్యింది. 16 సంవత్సరాల వరకు నాయిబ్ అమీర్, సెక్రటరి తాలీమ్ జమాఅత్ అహ్మదియ్యా రావల్ పిండి నగరం మరియు జిల్లా స్థాయిలో సేవలందించు భాగ్యమును కూడ పొందారు. ఫజ్లే ఉమర్ ఫౌండేషన్


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

డైరెక్టర్ మరియు మజ్లిస్ షూరాలోని అనేక కమిటీలకు సభ్యులుగా కూడ ఉన్నారు. బ్రిగేడియర్ గారు ఎంతో స్వచ్ఛతతో ధార్మిక సేవలందించేవారు. అందరితో కలసి మెలసి ఉండేవారు. ప్రజలకు సహకారం అందించేవారు. పేదవారికి మనస్ఫూర్తిగా సహకరించేవారు. ధార్మిక సేవలో ఎంతో క్రమబద్ధత, సమయపాలన కల్గి ఉండేవారు. స్వయముగా వీరు ఎంతో త్వరగా పనులు పూర్తి చేసేవారు, తమ మిత్రులకు కూడ త్వరగా పనులు చేయవలెనని సూచించేవారు. అలసత్వంను ఏ మాత్రం ఉపేక్షించేవారు కాదు. ధార్మిక పనిలో గాని, ప్రాపంచిక పనిలో గాని. తమ మజ్లిస్ ఆమ్లాకు అప్పగించిన పనిని గాని వారు ఏ స్థాయి మేరకు పూర్తి చేశారని వారిని అడిగి తెలుసుకునే వారు. వీరు అధికముగా దుఆలు చేసేవారు, ఆరాధనలు చేసేవారు, ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం గల స్వచ్ఛమైన వ్యక్తులు. చివరి క్షణం వరకు వారి జ్ఞాపకశక్తి కూడ చాలా బాగా పని చేసింది. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంల పట్ల చాలా అభిమానం గలవారు. తాము అహ్మదీయు లైనందున అల్లాహ్‌కు అనుక్షణం కృతజ్ఞతలు తెలిపేవారు. ఖుర్‌ఆన్ కరీం పఠించేవారు, హదీస్ నబ్వీ మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలు ఎల్లప్పుడు వారి మంచంమీద దిండు వైపు ఉండేవి. చాలా అధికముగా పుస్తక పఠనం చేసేవారు. పేదవారికి, అవసరం ఉన్న వారికి విశాల హృదయంతో ఎవరికి తెలియకుండా ఆర్థిక సహాయం అందించేవారు. ప్రత్యేకించి వితంతువులకు నిత్యవసర వస్తువులను అందించుటకు ఎక్కువగా ప్రయత్నించే వారు. ఎల్లప్పుడు ఇతరులకు సహాయం చేయుటకు సిద్ధముగా ఉండేవారు. ఎన్నో కుటుంబాలు వారి ఆర్థిక సహాయంతో చాలా ప్రయోజనాన్ని పొందాయి. వారు ఆర్థిక సహాయం కూడ పెద్ద ఎత్తున చేసేవారు. ఒకరు వారిని గూర్చి ఇలా వ్రాసారు. "వ్రాసిన వారి దుకాణం గతంలో కాలిపోయింది. చాలా నష్టం వాటిల్లింది. అట్టి పరిస్థితులలో ఎవరికి తెలియకుండా కొంత నగదును లేఖ వ్రాసిన వారికి ఇచ్చారు. ఈ విషయాన్ని గూర్చి ఎవరికి తెలియజేయకుము అని కూడ చెప్పారు. ఆ వ్యక్తి ఇంటికి వెళ్ళి చూడగా అందులో రెండు లక్షల రూపాయలు గలవు. కొన్ని రోజులకు వ్యాపారం సర్దుకున్న తరువాత వారికి ఆ డబ్బును తిరిగి ఇచ్చివేయుటకు ప్రయత్నించగా వారు నేను తిరిగి తీసుకోవడం కోసం ఇవ్వలేదని సమాధానమిచ్చారు."

జిల్లా రావల్ పిండికి చెందిన మురబ్బి తాహిర్ మహ్మూద్ గారు ఈ విధముగా వ్రాసారు. అమీర్ గారు చాలా నెమ్మదిగా మాట్లాడేవారు. దాన గుణంతో పాటు దుఆలు కూడ చేసేవారు. శుక్రవారం రోజు జుమా కంటే చాలా ముందుగా అయివానే తోహిద్‌కు వచ్చేవారు. ఎంతో శ్రద్ధతో, భక్తితో నవాఫిల్ సలిపేవారు. త్వరత్వరగా నమాజ్‌లు సలిపే వారికి ఖాదియాన్‌లోని సహబాలు నమాజ్ చేయు విధానాలను గూర్చి తెలిపేవారు. వీరు అక్కడే క్రమ శిక్షణను పొందారు. శ్రద్ధతో నమాజ్ సలుపే వారిని చూసి ఆనందించేవారు. నిర్దేశిత దుఆలను, దైవ స్మరణ వైపు అధికముగా శ్రద్ధ చూపేవారు. స్వయముగా దుఆలు చేసేవారు, ఎక్కువ సమయం నమాజ్‌లు సలుపేవారు. ప్రజలను నమాజ్ సల్పుమని గుర్తుచేసేవారు. అవసరం ఉన్నటు వంటి మిత్రులకు సహాయం అందించేవారు. ఈ విషయాన్ని అనేకులు వ్రాసారు. ఎవరైన కృతజ్ఞతలు తెల్పినచో అలా తెలుపకూడదని అనేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను అధికముగా అభిమానించే వారు. ఆ రచనలలో ఉన్నటు వంటి విజ్ఞానాన్ని మీటింగ్‌లలో వినిపించేవారు. ఫజ్లే ఉమర్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. ఫజ్లే ఉమర్ ఫౌండేషన్ సెక్రటరి నాసిర్ శంష్ గారు ఈ విధముగా వ్రాసారు. 2011 మధ్య కాలం నుండి 2019 చివరి వరకు వీరు ఫజ్లే ఉమర్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా ఉన్నారు. బోర్డు ఆఫ్ డైరెక్టర్‌లో జరుగు అన్ని సమావేశాలలో వృద్ధాప్యం వచ్చినప్పటికి బలహీనత ఉన్నప్పటికి క్రమం తప్పకుండా పాల్గొనేవారు. వారి దుఆలు..... వారి సలహాలతో ఎంతో మేలు జరిగేది. కీ॥శే॥ ఎంతో స్వచ్ఛత గలవారు. ధార్మికత గలవారు, ఖిలాఫత్ పట్ల స్వచ్ఛమైన అభిమానంను కల్గి ఉన్నటు వంటి సేవకులు. వారిలో ఉన్నటు వంటి ఒక ప్రత్యేకమైన లక్షణమేమనగా ఎంతో భక్తి శ్రద్ధలతో నమాజ్ సలుపేవారు. అల్లాహ్ తాలా వీరిని మన్నించుగాకా! వీరిపై దయ చూపు గాకా! వీరి స్థాయిని పెంచుగాకా! వీరి సంతానానికి వీరి సత్కార్యములు ఆచరించు భాగ్యమును కల్గించుగాకా!.

మూడవ జనాజ నమాజ్ డాక్టర్ హమీదొద్దీన్ గారిది. వీరు 121జీ.బే, గక్వాల్ ఫైస్లాబాద్‌కు చెందిన వారు. వీరు 29 ఫిబ్రవరి 2020న మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి కుటుంబంలో అహ్మదియ్యత్ వీరి తండ్రిగారైన ముహమ్మద్ ద్దీన్ గారు మరియు ఫర్సియాఁ గ్రామము, గుర్దాస్‌పూర్ జిల్లాకు చెందిన ఫతహ్ ద్దీన్ గార్లు ఒకేసారి బైఅత్ చేయడం వలన వచ్చింది. వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు గారి కాలంలో బైఅత్ చేశారు. వీరు ఖాదియాన్‌లో జన్మించారు. వీరి తండ్రిగారి పిన్నాన్న హజ్రత్ మౌలాన ముహమ్మద్ ఇబ్రహీం ఖాదియాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. గతంలో క్రైస్తవ ధార్మిక ప్రముఖ పండితుడు. చాలా కాలం వరకు ఖాదియాన్‌లో ఉన్నటు వంటి మదర్స అహ్మదియ్యలో ఉపాధ్యాయులుగా పనిచేశారు. భారత దేశ విభజన జరిగిన తరువాత వీరి కుటుంబ సభ్యులు ఫైస్లాబాద్‌లో నివాసం ఏర్పర్చుకున్నారు. వృత్తి పరంగా డిస్పెన్సర్. ఈ వృత్తి వలన వీరు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంత ప్రజలకు చాలా సేవచేయు భాగ్యమును పొందారు. పేదలకు ఉచితముగా వైద్యం చేసేవారు. ఎంతో సాధారణ స్వభావంను కల్గి ఉండే వారు. ధార్మికత గలవారు, బాల్యము నుండే నమాజ్‌లను క్రమం తప్పకుండా చదువునట్టి అలవాటు గలవారు, పవిత్ర ప్రదేశాలను గౌరవించే వారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గి ఉండేవారు. ఎంతో దయాగుణం గలవారు, దేవునిపై పూర్తి నమ్మకం గలవారు. ఒక విశ్వాస భరితుడు, న్యాసవంతుడు. ఏనాడు కూడ ఏ పని విషయంలో ఎవరిని తిరస్కరించ లేదు. అందరి శ్రేయస్సు కోరుకునే వారు, అందరికి సహాయం అందించే వ్యక్తిత్వం గలవారు. జమాఅత్‌లోని అనేక శాఖలలో సేవలందించు భాగ్యమును పొందారు. వారి కుమారుడు కరీమొద్దీన్ శంష్ గారు ప్రస్తుతం తంజానీయాలో మురబ్బి సిల్‌సిలాగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జమాఅత్ బాధ్యతల దృష్ట్యా వారు జనాజ నమాజ్ కొరకు చేరుకోలేక పోయారు. వీరి ఒక అల్లుడు కూడ మురబ్బి సిల్‌సిలా కాగా, మరొక అల్లుడు ముఅల్లిమ్ సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. వీరి ఒక మనుమడు రబ్వాలోని జామిఅ అహ్మదియ్యాలో ఆరవ తరగతిలో విద్యనభ్యసిస్తున్నాడు. వీరికి అనేక మంది మనుమలు, మనుమరాళ్లు. వారందరు వఖ్ఫే నౌ తహీరీక్‌లో గలరు. అల్లాహ్ తాలా వీరి ఆత్మకు శాంతిని చేకూర్చుగాకా, వీరి స్థాయిని పెంచుగాకా!, వీరిని కరుణించుగాకా!, వీరి వారసులకు కూడ విధేయతతో కూడిన తమ బైఅత్ హక్కులను చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!

నేను ముందుగా తెల్పినట్లు నమాజ్‌ల తరువాత పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను.


## ఎం.ఎస్.సి పిజిక్స్ మరియు బి. ఎడ్ అర్హత గలవారికి ఉద్యోగ అవకాశం:

సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ ఆధ్వర్యంలోని నజారత్ తాలీమ్‌లో ఒక ఉపాధ్యాయ ఖాళిని భర్తి చేయుటకై ఒక ప్రకటన వెలువడింది. ఆసక్తి గల అభ్యర్థుల కొరకు నిబంధనలు క్రింద పేర్కొనడం జరుగుతుంది.

1) ఆసక్తి గల అభ్యర్థులు యు.జి.సి అనుమతి గల ఏదేని విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎస్.సి ఫిజిక్స్ మరియు బి.ఎడ్ 50%మార్కులతో ఉతీర్ణులై ఉండాలి.

2) ఏదేని కాలేజీలో +2కు చెందిన ఫిజిక్స్ బోధించిన 2 సం॥ అనుభవం ఉండాలి. 3) ఆసక్తి గల అభ్యర్థి వయస్సు 22 నుండి 37 మధ్యలో ఉండాలి.

4) కేంద్రీయ ఉద్యోగ కమిటి ద్వారా అర్హత సాధించిన వారినే ముఖాముఖికి ఆహ్వానించడం జరుగుతుంది. 5) వ్రాత పరీక్షలో, ముఖాముఖిలో అర్హత సాధించిన వారు నూర్ ఆసుపత్రిలో దేహదుర్య పరీక్షలు చేయించుకొని ఫిట్‌నెస్ పత్రమును సమర్పించవలసి ఉంటుంది. 6) ముఖాముఖి కోసం, దేహదుర్య పరీక్షల కోసం ఖాదియాన్ వచ్చి పోవుటకు అయ్యే ఖర్చులన్ని అభ్యర్థియే భరించవలెను.

7) భర్తి జరిగినచో ఖాదియాన్ ఉండడానికి అభ్యర్థియే స్వయముగా నివాస ఏర్పాటు చేసుకోవలెను. 8) బదర్ వార పత్రికలో ఈ ప్రకటన ప్రచురించబడిన రెండు మాసాలకు పరీక్ష తేదీలను ప్రకటించడం జరుగుతుంది. 9) ఈ ఉద్యోగ భర్తికై నజారత్ దివాన్ నుండి ఫారమును తెప్పించుకొని, సూచనల మేరకు ఫారమును నింపి ఖాదియాన్‌కు పంపగలరు.

## నేటి సమాజానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు గారి విలువైన సూచనలు:

వేసవి కాలంలో పాశ్చాత్య దేశాలలో వివస్త్రతులే అధికముగా కనిపించెదరు. వాస్తవానికి అల్లాహ్ తాలా వస్త్రములనే సౌంధర్యంనకు మూలం అని తెల్పెను.కాని నేటి మన సమాజంలో వివస్త్రతనే ప్యాషన్‌గా భావించుకోవడం జరుగుతున్నది. ఈ ప్యాషన్ ప్రభావం ఎంతగా వ్యాపించినదనగా గత కొద్ది రోజుల క్రితం ఒక వార్త పత్రికలో ఏదో ప్రదేశములో కొందరు ముసల్మాన్ అమ్మాయిలు సైకిల్ ప్రయాణం చేయుచుండగా వేసవి ఉక్కబోత ఎక్కువడం వలన వారి దుప్పువులను విప్పినట్లు ప్రచురించడం జరిగినది. అనగా ముసల్మానులు కూడ శరీర సౌంధర్యమును కాపాడు దుస్తువులను విప్పుటలో ఎలాంటి తప్పులేదని భావించే రోజులు వచ్చాయని అర్దమవుతుంది. కనీసం సిగ్గు వలనైన ఈ లాంటి చర్యలను తప్పుగా భావించిన రోజులు గతంలో ఉండేవి. హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారి సమయంలో నేడు గల ఈ వివస్త్రతలో కనీసం 70%లేదా80% తక్కువగా ఉండేది. అయినను ఆ కాలం నాటి ఒక ప్రముఖ ఆంగ్లేయ చిత్రలేఖకుని మహిళల నుద్దేశించి వ్రాసిన వ్యాసమును గూర్చి హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ప్రస్థావించిరి: వారు ( చిత్రలేఖుడు) ఇలా వ్రాసిరి, నేటి సమజాంలో పాశ్యాత్య దేశపు మహిళలు తమ శరీర ప్రదర్శన కొరకు చాలా సంసిద్దత చూపిస్తున్నారు, నేను( చిత్రలేఖుడు) ఒక చిత్ర లేఖునిగా మహిళల, పురుషుల నగ్న శరీరాలను ఇతరుల కన్న అధికంగా చూచుటకు అలవాటు పడిపోయాను. అందుకోసమే నేను ఒక ప్రావీణ్యత గల కళాకారుడిగా సూచించుచున్న విషయం ఏమనగా నగ్న శరీరము సౌంధర్యాన్ని పెంచకపోగా కొన్ని సందర్భాలలో అట్టి మహిళలు పురుషుల దృష్ఠిలో దిగజారి పోయినవారి సంఖ్యలో చేరెదరు, అందువలనే ఒకవేళ ఏ మహిళ అయిన తన సౌంధర్యాన్ని పొగిడించుకోవడం కొరకు నగ్నత్వాన్ని ప్రదర్శించినచో అది అనేక సందర్భాలలో పొగుడుటకు బదులు అసహించుకొనుటకు కారణమగును. హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఇలా ఫలితాన్ని తెలిపిరి: ఇది యూరప్‌కు చెంది, ప్రావీణ్యత సాదించిన ఒక కళాకారుడి అభిప్రాయం, ఈ అభిప్రాయం చాలా సరైనది, మరియు ఆదరించదగినది.

( సేకరణ: ఖుత్బాతే మహమూద్,సంపుటి15, పుట 152-153)

అదే విధముగా పురుషులు కూడ వారి విలువలను తగ్గించే, వారిని వికృతంగా చూపే విధముగా చిత్ర, విచిత్రమైన దుస్తువులు దరించుచున్నారు. కాని నేడు స్వాతంత్రము పేరున నలుగురు వ్యక్తులు ప్రోగై వారి నీచమైన ఆలోచనలను తెలిపిన కూడ వాటికి ప్రాదాన్యత నిస్తున్నారు. దాని వలన సమాజపు విలువలు పూర్తిగా చేడిపోవడమే గాకా రోజు రోజుకు దిగజారి పోతున్నాయి. నేటినుండి 70లేదా80 సంవత్సరములకు పూర్వం ఒక కళాకారుడు వాస్తవ అభిప్రాయంను తెల్పినను ఎవరు ప్రాధాన్యతనివ్వడం లేదు. ఈ కాలపు కళాకారులు కూడ బహుశా ఇంత గొప్పగా తమ అభిప్రాయంను తెలుపే సహాసం చెయలేరు. అంత ధైర్యం వీరిలో లేనేలేదు. అందు వలనే సంస్కారపరంగా దిగజారుడు తనం పెరుగుతుంది. వివస్త్రతయే సౌంధర్యముగా చెప్పుకోబడుతుంది.

అందుకే గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా వివస్త్రత, నగ్నత అనేది సౌంధర్యము కాదు.మరేదో అవుతుంది. ఈ ఆంశంపైనే హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇరువురి అనుచరుల చర్చను గూర్చి ఇలా తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అ లైహిస్సలాం గారి కాలంలో ఒకసారి హజ్రత్ మౌళ్వి హకీం నూరొద్దిన్(ర.అ) ప్రథమ ఖలీఫాగారు మరియు హజ్రత్ మౌళ్వి అబ్దుల్ కరీం (ర.అ) గార్ల మధ్య సౌంధర్యముపై చర్చ మొదలైనది. సౌంధర్యమును గుర్తించటం అనేది తేలికైన విషయం కాదు. ప్రతి ఒక్కరి కళ్ళు దానిని సరిగా గుర్తించలేవు. ఎవరు సౌంధర్యవంతులు మరెవరు సౌంధర్యహీనులు అనేది కేవలం వైధ్యుడే గుర్తించగలడని హజ్రత్ మౌళ్వి హకీం నూరొద్దిన్ (ర.అ) గారు తెల్పిరి. అందుకు మౌళ్వి అబ్దుల్ కరీం (ర.అ) గారు ఇందులో కష్టతరమైన విషయం ఏమున్నది. కళ్ళున్న ప్రతి ఒక్కరు ఆ సౌంధర్యమును గుర్తించగలరు. బహిరంగముగా చూసి గుర్తుపట్ట వచ్చును అని తెల్పిరి. వాస్తవంగా మేమనగా కనులున్న ప్రతిఒక్కరు ఆ సౌంధర్యమును గుర్తించవచ్చును కాని ఆ విధముగా గుర్తుంచుటలో పొరపాట్లు కూడ జరుగవచ్చును. కాని వైధ్యుడు ఒక్కడు మాత్రమే ఏవరు వాస్తవంగా సౌంధర్యవంతులు, ఏవరు బహిరంగముగా సౌంధర్యవంతలు అనేది ఖచ్చితంగా గుర్తించ గలడని హజ్రత్ హకీం నూరొద్దిన్ (ర.అ) గారి మనసులోగల ఉద్దేశం. ఆ చర్చ మద్యలోనే హజ్రత్ హకీం నూరొద్దిన్ (ర.అ) గారు నీ దృష్ఠిలో ఏవరు సౌంధర్య వంతులని ప్రశ్నించగా అనుకోకుండ వారి వద్దకు వచ్చిన ఒక వ్యక్తిని చూపిస్తు ఇతను సౌంధర్యవంతుడని మౌళ్వి అబ్దుల్ కరీం (ర.అ) గారు సమాధానం ఇచ్చిరి. అందుకు నీ దృష్ఠిలో ఈ వ్యక్తి సౌంధర్యవంతుడు, కాని ఇతని వెముకలలో లోపమున్నది ప్రథమ ఖలీఫా గారైన హజ్రత్ హకీం నూరొద్దిన్ గారు తెల్పిరి. మరల ప్రథమ ఖలీఫాగారు ఆ వ్యక్తిని తమ వద్దకు పిలిపించుకొని, అతని చొక్కాను విప్పమనెను, ఆ వ్యక్తి చొక్కా విప్పగా వంకరతిరిగిన వెముకల పంజరంను చూసి హజ్రత్ మౌళ్వి అబ్దుల్ కరీం (ర.అ) గారు " లా హౌలా వలా ఖువ్వతా ఇల్లాబిల్లా" చదివి ఇతని శరీరంలో ఇంత పెద్ద లోపమున్నదని నాకు తెలియదనిరి. నేను కేవలం అతని ముఖంను చూసి ఇతను సౌంధర్యవంతుడని భావించితిననిరి.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి15, పుట 154-155)

కావున కొన్ని సమయాలలో అంతర్గత సౌంధర్యము కనిపించక బహిరంగ సౌంధర్యము మాత్రమే కనిపించును, అందుకే ఒకవేళ అల్లాహ్ తాలా కొన్ని లోపాలనుండి కాపాడుకొనుటకు దుస్తువులు ధరించమని ఆదేశించినాడు. తద్వారా ఎంతో కొంత వరకు ఆ దుస్తువులు మానవుని అంధమునకు తోడ్పడుతాయి. కాని మానవుడు ఫ్యాషన్ పేరుతోఆ దుస్తువుల నుండే దూరం అవుతున్నాడు.

మానవుని స్వభావంలో ఒంటరితనం అనేది లేదు, ఏవరో ఒకరితో


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ الۡاَقَاوِيۡلِ۔ لَاَخَذۡنَا مِنۡهُ بِالۡيَمِيۡنِ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِيۡنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉ పదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 09 APR 2020 Issue No. 15.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అనుబంధాన్ని ఏర్పర్చు కొంటాడు. ఆ అంశంను వివరిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ( ర.అ) గారు ఇలా తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒక సంఘటనను ఇలా తెల్పిరి: ఒక సమావేశంలో ఏవరైన గోదుమ రోట్ట తిన్నారా? అని చర్చ జరుగుతున్నది. ఆ రోజులలో ప్రజలు ఎక్కువగా జొన్న రోట్టెలు, సజ్జ రోట్టెలే తినేవారు, గోదుమలు అతి కష్టము మీద లభించేవి, ఏవరివద్దనైన గోదుమలున్నాయని తెలసినచో సిక్కులు వారినుండి లాక్కునే వారు. మేమెవరము గోదుమ రోట్టెలు తినలేదని అందరు ముక్తకంఠంతో సమాధానం ఇచ్చిరి, కేవలం ఒక్కరు మాత్రమే గోదుమ రొట్టెలు చాలా రుచికరంగా ఉంటాయని సమాధానం ఇచ్చెను. నీవు గోదుమ రోట్టెలు తిన్నావా ? అని మిగిలిన వారందరు ప్రశ్నించగా, నేను తినలేదు కాని ఒక వ్యక్తి తినుచుండగా నేను చూసాను, తినే వ్యక్తి నోరూరించుకుంటు తిన్నాడు కావున నేను గోదుమ రోట్టెలు చాలా రుచికరంగా ఉంటాయని భావించితిని అని అనెను. (అల్ ఫజల్ 17 ఫిబ్రవరి 1955, పుట3, సంపుటి 44-9, సంఖ్య 41),

అల్లాహ్ తాలాను పొందు విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తరచుగా ఒక సూఫి వాక్యమును పంజాబిలో ప్రస్థావించే వారు: నీవు ఏవరో ఒకరి చెంతన చేరుము, లేదా ఎవరో ఒకరు నిన్ను తన చెంతన చేర్చుకొనవలెయును. అనగా ఈ జీవిత విధానము ఏవిధముగా యున్నదగా నీవు ఎవరోఒకరికి అంకితము అగుము, లేదా ఎవరైన నీ వారు కాలెయును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు "తీయిన్" నుండి జన్మించుటఅనే దానికి ఇదే అర్థమనిరి. ( మానవుడు మట్టిలో నుండి జన్మించినాడు, తనకు తానే అందులో వేసుకొంటాడు) అనగా మానవుని స్వభావంలో దాగిఉన్న విషయం ఏమనగా అతడు ఏవరి సోంతమైన అవుతాడు, లేదా ఏవరినైన తన సోంతం చేసుకుంటాడు, పిల్లవాడు సరిగా జ్ఞానం రాకముందే ఏవరికైన సోంతమవడం కొరకు ప్రయత్నిస్తుంటాడు. యవ్వనం చాలా కాలం తరువాత వస్తుంది. అయిన కూడ పసితనంలో అమ్మాయిలను చూసినచో వారు ఆడుకునే సమయంలో ఇది నా బొమ్మ, ఇది నీ బొమ్మ అని అనుకుంటారు. మరల వారి పరస్పర అనుబంధం. మన సమాజంలో చిన్న పిల్లలు బొమ్మలకు పెళ్ళిళ్లు చేస్తుంటారు, అంతే గాకుండ ఆ అమ్మాయిలు వారి తల్లులను అనుసరించి ఆ బొమ్మలను తమ పిల్లలుగా భావించి, వాటిని ఒడిలో ఎత్తుకోవడం జరుగుతుంది. వాటిని ముద్దాడుతారు, అంతేగాకా వారి తల్లులు వారికి పాలు త్రాగించినట్ల, వారు కూడ ఆ బొమ్మలను చాతికి హత్తుకుంటారు. ఇదంతయు మనకు మన సమాజంలో కనిపిస్తుంది. ఎందుకనగా వారి మనస్సు కూడ వారిని ఏవరికైన సోంతంకమ్మని, లేదా ఏవరినైన సోంతం చేసుకోమ్మని చెబుతుంటుంది. అదే విధముగా అబ్బాయిలను చూడడండి, ఎప్పటి వరకైతే వారి వివాహం కాదో అప్పటి వరకు వారు వారి తల్లితోనే ఉంటారు. వివాహం జరుగగానే భార్యతోనే అంటిపెట్టుకొని ఉంటారు. అందు వలనే అల్లాహ్ తాలా ఈ అంశంనే ప్రస్థావించుచు ఇట్లనెను: "ఖలకల్ ఇన్సాన మిన్ అలక్" అనగా మానవునికి అతడు ఒక అంటుకొను రక్తపు మాంసంతో పుట్టించెను. ఎవరో ఒకరికి అంకితమగుట, లేనిచో మనశ్శాంతి పొందలేని స్వభావంను మానవునిలో అల్లాహ్ తాలా పుట్టించెను. ( అల్లాహ్‌తో అనుబంధం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి23, పుట 136-137) ఇహ, పరలోకము రెండు లభించును. ఒకరికి అంకితమగు ఉత్తమ పద్ధతి ఏమనగా మానవుడు అల్లాహ్ తాలా కు అంకితమవడం కోసం కృషి చేయవలెయును.

ప్రేమ ప్రమాణం, అల్లాహ్ తాలాతో సంబంధమును ప్రస్థావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవైద్ (ర.అ) ఇట్లనిరి: ఈ ఉదా॥ ఒక పిచ్చివానిది. వారిప్పుడు మృతిచెందిరి. అది ఒక పిచ్చివాని ఉదా॥ అయినను అతడు నా ఉపధ్యాయుడు కూడ, కాని దీనితో అతనికి ఎంత ప్రేమ గలదో స్పష్టమగును. పాఠశాలలో బోధించె నా ఒక ఉపధ్యాయుడు అనంతరం తనకు తాను ప్రవక్తగా కూడ ప్రకటణ చేసిరి. వారి నామము మౌల్వి యార్ ముహమ్మద్. వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల ఎంత ప్రేమ ఉండేదనగా దీని వలనే వారికి పిచ్చి ఎక్కినది. అంతకు ముందుకూడ వారి మెదడులో కూడ ఏదో లోపము ఉండవచ్చును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల ప్రేమ పెరుగుచు, పెరుగుచు వారికి పిచ్చి పట్టినట్లు మేము భావించితిమి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రతి భవిష్యవాణిని వారు తమ గూర్చియేనని చెప్పుకునే వారు. ఆ పిచ్చి ఎంత వరకు ముదిరినదనగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రేమలో పలు సార్లు కొన్ని అనవసర, అసమంజస చర్యలకు పాల్పడెరి వారు. ఉదా॥ వారు నమాజులోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శరీరంపై తన చేయు త్రిప్పుటకు ప్రయత్నించెవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వారి ఈ స్థితిని గమనించి, ఆ పిచ్చి ముదిరిన రోజులలో వారోచ్చి తమ వెనుక కూర్చొనీయకుండ జాగ్రత పడుటకు కొందరు వ్యక్తులను నియమించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంభాషించినప్పుడు, లేదా ఉపన్యసించునప్పుడు తమ తొడలపై తమ చేతిని కొట్టినట్లు వాల్చెవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తమ హస్తమును ఊపినప్పుడు మౌల్వి యార్ ముహమ్మద్ గారు వెంటనే దూకుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమీపంనకు చేరేవారు. మౌల్వి గారు ! మీరు ఇలా ఎందుకు చెసినారని ఏవరైన అడిగినప్పుడు నన్ను హజ్రత్ మజీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు సంజ్ఞ చేసి పిలిచినారని చెప్పెవారు. (ఖత్బాతే మహమూద్, సంపుటి15, పుట531,532)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఈ ఉదా॥తెల్పి ఇట్లనిరి: ప్రేమ, అనురాగం నకు ఇది ఒక ఉదాహరణ, ప్రేమికుడు తనవైపు చూడకున్నను, పొరపాటున తగిలిన ప్రేమికుని హస్తమును చూసి కూడ తనను సమీపంనకు రమ్మని పిలిచినారని భావించుదురు. కాని మనము అల్లాహ్ తాలా ను ప్రేమించుచున్నామని ప్రకటణ చేయుదుము. నమాజ్ కొరకు రమ్మని, సఫలము వైపునకు రమ్మని అల్లాహ్ తాలా నుండి స్పష్టమైన ప్రకటణ వెలడినను మనము నమాజ్‌ల కొరకు పరుగెత్తము, జుమా కొరకు సంసిద్దమై వెళ్ళము. (ఖత్బాతే మహమూద్, సంపుటి15, పుట531,532)

కావున ఇటు వైపు ప్రతి అహ్మది దృష్టి సారించవలెయును. అల్లాహ్ తాలా స్పష్టమైన పిలుపును వినుచు ఆ పిచ్చివాని వలే పరుగెత్తుకొంటు రావలెయును, మస్జిద్‌లకు హాజర్ కావలెయును. ఇప్పుడు సెలవులైనందున పిల్లలు తమ తల్లిదండ్రులను తీసుకొని వచ్చుచున్నారు. కాని తరువాత క్రమ, క్రమంగా హాజర్ శాతం తక్కువగును. అందుకే గుర్తు కూడ చేయుచున్నాను. మన నమాజ్‌ల రక్షణ, మరియు హక్కులు చెల్లించు అనుగ్రహమును అల్లాహ్ తాలా మనందిరికి ప్రసాదించుగాకా! (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz